



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 28 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08





# ఆరెంజ్ అలర్ట్

## జిల్లా యంత్రాంగం అప్రమత్తం

- జిల్లాకు తప్పిన భారీ ముప్పు?
- అయినా.. ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం..
- రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం
- అప్రమత్తంగా ఉండాలి..: ఇంఛార్జి కలెక్టర్ అదితి సింగ్
- సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్..
- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

2 పేజీలో

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

నైరుతి - ఆగ్నేయ బంగాళాఖాతాలను ఆనుకుని మొంథా తుఫాన్ వేగంగా కదులుతోంది. మంగళవారం రాత్రి, లేదా బుధవారం ఉదయం మచిలీపట్నం, కళింగపట్నం ఏరియాలో.. కోస్తా ఆంధ్రప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఏపీలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉందని తెలిపింది. వైఎస్సార్ కడప జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు సీఎం చంద్రబాబు నేరుగా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికార యంత్రాంగాలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తం చేస్తున్నారు.



### అప్రమత్తంగా ఉండాలి..

జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఇంఛార్జి కలెక్టర్ అదితిసింగ్ ఆదేశించారు. 28,29 తేదీలలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు.



### సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి. పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి.

## శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు



3లో

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీలు

వార్త 4వ పేజీలో

## కడప రిమ్స్ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు

8లో

### బుగ్గవంక డ్యామ్ తట్టు ప్రాంతాలను పరిశీలించిన

## నగరపాలక సంస్థ కమిషనర్



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** రాబోయే రెండు రోజుల పాటు భారీ వర్షాల సూచనల నేపథ్యంలో కడప నగరపాలక సంస్థ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి , ఆర్డీవో జాన్ ఎర్విన్ తో కలిసి బుగ్గ వంక డ్యామ్ మరియు బుగ్గ వంక పరిసరంలోని లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ జగదీశ్వర రెడ్డితో కలిసి లోతట్టు ప్రాంతాల పరిస్థితులను సమీక్షించారు. వర్షాల నేపథ్యంలో ఎక్కడైనా నీటి నిల్వలు, డ్రెయినేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల భద్రత కోసం మున్సిపల్ సిబ్బంది నిరంతర పహారా నిర్వహించాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించే విధంగా సిబ్బంది సిద్ధంగా ఉండాలని కమిషనర్ సూచించారు.

### రసాభాసగా ప్రొద్దుటూరు

## కౌన్సిల్ సమావేశం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో సోమవారం మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. ఈ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి హాజరయ్యారు. పట్టణంలో దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తే ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసే క్రమంలో పాలకమండలి ఆమోదం తెలిపిన ఎగ్జిబిషన్ గెజిట్‌లోని నిబంధనల ఉల్లంఘనపై మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని వైసీపీ కౌన్సిల్ సభ్యులు నిలదీశారు. ముందుగా ఉప్పల్ అధికారులు 19 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ ముందు ఉంచారు. అందులో ప్రధానంగా పట్టణంలో కుక్కల సమస్య అధికంగా ఉందని సభ దృష్టికి తెచ్చారు. ఇదే విషయంపై మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఆపరేషన్ చేసిన కుక్కలనే ..మిగతా 2పేజీలో

### విద్య, వైద్యం పేద ప్రజలకు దూరం చేసే ప్రయత్నమే

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

**మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి**



**చాపాడు, మేజర్‌న్యూస్ :** విద్యా, వైద్యం పేద ప్రజలకు దూరం చేసే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురాంరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిదిలోని అల్లాడుపల్లె దేవలాలు వద్ద మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి ..మిగతా 2పేజీలో

# ఆరెంజ్ అలెర్ట్ - జిల్లా యంత్రాంగం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

మొంథా తుఫాన్ ముప్పు కడప జిల్లాకు తప్పినట్లే కనిపిస్తోంది. అయితే తుఫాన్ తీరం దాటే సమయంలో పలు జిల్లాల్లో ఫ్లాష్‌ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రధానంగా ఆరు రాయలసీమ జిల్లాల్లో, మూడు కోస్తా జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొంది. వైఎస్సార్ కడప జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉన్నట్లు వెల్లడించింది. అలాగే ఏపీలోని పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లను ప్రకటించింది వాతావరణ శాఖ. కడప జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మంగళ, బుధవారం రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీంతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదితిసింగ్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. 28,29 తేదీలలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తాయని, సమర్థవంతంగా విపత్తును ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ప్రధానంగా మొంథా తుఫాన్ ప్రభావం వల్ల జిల్లాలో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో ఆర్డీఓ పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు, ఆహార సరఫరా, విద్యుత్,వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు, వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

**జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూమ్స్..**

అత్యవసర సహాయ సమాచారం నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 – 246344

కడప : 08562 – 295990

జమ్మలమడుగు : 95028 36762

బద్వేలు : 6301432849

పులివెందుల : 8919134718. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నెంబర్లు : 112, 1070, 1800 425 0101 లకు కాల్ చేయవచ్చని అధికారులు చెబుతున్నారు.

**సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్..**

మొంథా తుఫాన్‌పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమించాలి. పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3,000 చొప్పున నగదు, అలాగే 25 కేజీల బియ్యంతో సహా నిత్యావసరాల పంపిణీ చేయాలి. తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలి. ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలి. జిల్లాల్లో తుఫాను రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదే..అంటూ ఆయన స్పష్టం చేశారు.

## వయోజన, బాలికల విద్యపై అవగాహన

### ఆరోగ్యం, పోషణ పట్ల శ్రద్ధ వహించాలని సూచనలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆర్జియుకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా వయోజన, బాలికల విద్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరవ రోజు సందర్భంగా సోమవారం కొండ్రవాళ్లపల్లి, కుమారకాల్వ, తాళ్లపల్లి, కుమ్మరాంపల్లి, సిఎంపల్లి, ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ర్యాలీని చేపట్టినట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి వెల్లడించారు. అలాగే ఆహార అలవాట్లు, పరిశుభ్రత వాతావరణం, సమతుల్యమైన పోషణ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే కుమ్మరాంపల్లి గ్రామంలోని ఎస్టీ కాలనీలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం డా.బిఆర్ అంబేద్కర్ కళాశాలలో కెరీర్ లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఎన్ఎస్ఎస్ విభాగం-13 అధికారి, ఆర్జియుకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ పలు దిశానిర్దేశాలు చేసి, విద్య వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఏఓ రవికుమార్, అధికారులు రత్నకుమారి, తిరుపతి రెడ్డి, గోవర్ధన్, సుబ్బారాయుడు, కోనప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన అవసరం లేదు

## టెలికాన్ఫిరెన్స్‌లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్



కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్: మంథా తుఫాన్ ప్రభావం ప్రారంభం అయిన నేపథ్యంలో.. ఆందోళన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలని.. ఎలాంటి విపత్తులు ఎదురైనా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా అధికారులకు సూచించారు. మంథా తుఫాను పరిస్థితులను ఎదుర్కొనే చర్యలు, సంసిద్ధతపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా స్థాయి అధికారులతో సోమవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అధిక వర్షాలు కురవడం వలన రిజర్వాయర్లు, నదులు, వాగులు, వంకలు, చెరువులు.. ఉప్పొంగే అవకాశాలు ఉన్నందున.. పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు సంబంధిత సిబ్బందితో 24 గంటలు సిద్ధంగా ఉండాలన్నారు. ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అలర్ట్‌గా ఉండాలన్నారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి కార్య స్థానాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అన్ని రెవెన్యూ డివిజన్ల పరిధిలో పోలీసు, అగ్నిమాపక సిబ్బందితో పాటు.. రెస్క్యూ టీమ్ ను కూడా అందుబాటులో ఉంచుకోవాల న్నారు. అత్యవసర సహాయ సమాచార నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ నెంబర్లను సద్వినియోగం చేసుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

# రసాభాసగా ప్రొద్దుటూరు కౌన్సిల్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)



తిరిగి తరలించడంపై ఆయన మండిపడ్డారు. ఒక్కో కుక్క కు మున్సిపల్ విభాలనుండి 1550 రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు కానీ మున్సిపల్ అధికారులు ఆపరేషన్ చేసిన కుక్కల్ని తిరిగి తరలించడంపై కుక్కల విషయంలో కూడా అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆపరేషన్ చేసిన కుక్కలను ఎందుకు తరలిస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలని త్వరగా తరలించిన మాట వాస్తవం ఉందని కానీ అక్కడ వైద్యులు పరిశీలించి ఆపరేషన్ చేసిన కుక్కలను తిరిగి పంపిస్తారని తెలిపారు. అలాగే ప్రధానంగా దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్కు సంబంధించిన గెజిట్ మేరకు కాకుండా అధికారులు వ్యవహరించడంపై వైస్ చైర్మన్ బంగారు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ గెజిట్లో పొందుపరిచిన మేరకు ఎగ్జిబిషన్ గుత్తేదారుడు పూర్తి చెల్లింపులు చేసిన తర్వాతనే అనుమతులు ఇవ్వాలన్న దాన్ని ఉల్లంఘించి అధికారులు పూర్తి చెల్లింపులకు సంబంధించి చెక్కులు తీసుకొని అనుమతులు ఇచ్చామని చెప్పడం పై బంగారు రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాకుండా చెక్కులు తీసుకున్నామని చెప్పడంలో అధికారులు గుత్తేదారునికి మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయంపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి కల్పించుకొని ఈ అంశం కోర్టులో ఉందని కోర్టులో ఉన్న అంశాన్ని కౌన్సిల్లో చర్చకు తావు లేదని తెలిపారు. ఎమ్మెల్యే వరద వ్యాఖ్యలకు స్పందించిన బంగారు రెడ్డి తమతో ఈ అంశాలపై చర్చ జరపకుండా తోక ముడిచి కోర్టులో ఉందని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కేవలం అధికార పార్టీ కి కొమ్ముకాస్తూ అధికారులు గుత్తేదారునికి మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని ఈ అంశాన్ని కోర్టులో తేల్చుకుంటామని కోర్టులో అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందన్నారు. మొత్తం 19 అంశాలకు గాను 18 అంశాలు కౌన్సిల్ ఆమోదం పొందాయి. ఒకే అంశం మాత్రం వాయిదా వేశారు. అలాగే మెప్మా శాఖకు సంబంధించి వస్తువుల విషయంలో అధిక రేట్లు పెట్టారని కౌన్సిల్ సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. వస్తువులపై అధిక రేటు పెట్టడం వల్ల ఎవరు కొనేందుకు ముందుకు రావడం లేదని రేటు తగ్గిస్తే కొనుగోలుకు ముందుకు వస్తారని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చిత్తా రవిచంద్ర రెడ్డి మున్సిపల్ ఇంజనీర్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లెలో రచ్చబండ-కోటి సంతకాల సేకరణ



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం నాగిరెడ్డిపల్లె గ్రామంలో సోమవారం వై. యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ మరియు రచ్చ బండ కార్యక్రమం నిర్వహించబడింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ రంగానికి అప్పగించకుండా, పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరేన్ రామాంజుల రెడ్డి గారు మాట్లాడుతూ "వైద్య విద్యను వ్యాపారంగా మార్చడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధం. ప్రభుత్వ వైద్య విద్యను బలపర్చడం అవసరం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి నరేన్ రామాంజుల రెడ్డి , పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం పేద ప్రజలకు దూరం చేసే ప్రయత్నమే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన తర్వాత గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ప్రవేటీకరణ అమల్లోకి వస్తే పేద విద్యార్థులకు వైద్యం. విద్య దూరమవుతుందన్నారు. ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయన్నారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం మరియు డాక్టర్ అవ్వాలనే కోరిక అందుబాటులో లేకుండా పోతుందన్నారు. రైతుల పరిస్థితి ఈ ప్రభుత్వంలో దారుణంగా ఉందన్నారు. పండిన పంటలు అమ్ముకునే పరిస్థితి కనిపించడంలేదన్నారు. నవంబర్ 4న నియోజకవర్గ కేంద్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలను చైతన్యం చేసి ఈ ర్యాలీలో పాల్గొనేలా చేయాలని కార్యకర్తలకు సూచించారు. మండల పరిధిలో పదివేల మందితో సంతకాలు చేయించి ఈ కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టీ. లక్ష్మయ్య, వైసీపీ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు రవి శంకర్ రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సి.వి సుబ్బారెడ్డి, మహేష్ యాదవ్, సురేష్, జయరామిరెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ గడువు పొడిగింపు

### పురపాలక కమిషనర్ రాముడు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ గడువు పొడిగించడం జరుగుతుందని పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు తెలిపారు. ఈ సందర్భంగా 23వ తేదీ నాటికి ముగిసిన అనధికారిక లేఅవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణను, జి ఓ ఎమ్ ఎస్ నెంబర్. 1173 ఎమ్ ఏ,యూ,డి 27 నెలలు అనగా 23.01.2026 వరకు పొడగించారు. ఇప్పటి వరకు పులివెందుల పురపాలక సంఘ పరిధిలో 116 మంది ప్లాట్ల యజమానులు ధరఖాస్తులు దాఖలు చేసియున్నారు. ఎల్ఆర్ఎస్ నందు క్రమబద్ధీకరణ చేసుకోని ప్లాట్లకు, బిల్డింగ్ అనుమతులు మంజూరు చేయబడవు మరియు బ్యాంకు లోన్లు కూడా రావని తెలపడమైనది. కావున ఇప్పటికి క్రమబద్ధీకరణ చేసుకోని ఫ్లాట్ యజమానులు త్వరగతిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు తెలిపారు.

# పొలతలలో తొలి కార్తీక సోమవారం. బారులు తీరిన భక్తులు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతల నందు సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారి దర్శనార్థం భక్తులు బారులు తీరటం విశేషం... ఈ సందర్భంగా ఆలయ ఈవో కృష్ణ నాయక్, చైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డి, భక్తులు స్వామి వారిని పల్లకిలో ఆలయం చుట్టూ ఊరేగింపు చేయగా ప్రజలు మల్లేశ్వరుని తనవి తీర దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుర్రంగుంపు రిజర్వాయర్ పరిశీలించిన అధికారులు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 'మెంథా' తుఫాను ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అదే క్రమంలో చింతకొమ్మదిన్నె మండలంలోని గుర్రంగుంపు రిజర్వాయర్ సమీప ప్రాంతాలను అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆర్డీవో జాన్ ఇర్విన్, తహసిల్దార్ నాగేశ్వరరావు, చింతకొమ్మదిన్నె సీఐ బాలమద్దిలేటి తదితరులు రిజర్వాయర్ పరిసర ప్రాంతాలను సందర్శించి నీటి మట్టం, వాగు ప్రవాహం మరియు భద్రతా పరిస్థితులను సమీక్షించారు. అధికారులు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో పాటు వచ్చే రెండు రోజుల తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. బుగ్గవంక డ్యాం ఇప్పటికే దాదాపుగా నిండిన పరిస్థితిలో ఉందని, ప్రజలు రిజర్వాయర్ సమీప ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పాడుబడిన మిద్దెలు, గోడల పక్కన ఉండకూడదని, అవసరమైతే ప్రభుత్వ షెల్టర్లలో ఆశ్రయం పొందాలని సూచించారు. పిల్లలు, యువకులు వాగులు, చెరువుల వద్దకు వెళ్లి వీడియోలు తీయడం, రీల్స్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సచివాలయ సిబ్బంది లేదా మండల స్థాయి అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు మండల పరిపాలన అధికారులు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలంలోని 4వ ఎంపీటీసీ పరిధిలో వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు నిత్యపూజయ్య,2వ వార్డు పరిధిలో కమలాపురం విద్యార్థి విభాగ అధ్యక్షుడు గుమల్ల సాయి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ విద్యను ప్రైవేటు రంగానికి అప్పగించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు నష్టపోతారని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విశేష స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.ఎన్.భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,వైసీపీ నాయకులు శ్రీనివాసరాజు,అల్లి శ్రీరామ్మూర్తి, సత్యరాజు, రవీంద్రారెడ్డి, దేవ గుడి భాస్కర్ రెడ్డి,టి.ఎన్. చంద్రారెడ్డి, వారిష్, చంద్ర, పందు,కుమార్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు సురక్షితమైన ప్రాంతాల్లో ఉండండి

### ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించండి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మొంథా తుఫాన్ ప్రభావం సోమ, మంగళ, బుధవారాలలో తుఫాన్ ప్రభావం ఉన్నందున కలసపాడు, పోరుమామిళ్ల, కాశినాయన మండల పరిధిలోని ప్రజలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి/పడిపోవడానికి అవకాశమున్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో/ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్, ఆఫ్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు, వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి. ఏమైనా పోలీసు సహాయార్థం ఈ నెంబర్ (9121100630)కు ఫోన్ చేయాలి అన్నారు. అదేవిధంగా మూడు మండలాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. పోరుమామిళ్ల లోనీ స్త్రీ శక్తి భవన్, రంగసముద్రం సచివాలయం, కలసపాడులో బాలుర ఉన్నత పాఠశాలలో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

# ప్రధాన మురుగుకాలువల్లో పూడిక తీత




**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అరుంధతి నగర్ పరిసరాల్లో ప్రధాన మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడిక తీత పనులను సోమవారం డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు, సర్పంచ్ వెంకట సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సీహెచ్‌సీ సమీపం నుంచి అరుంధతి నగర్ వరకు అలాగే బెస్త కాలనీ ప్రాంతం నుండి ఆంధ్ర స్పైస్ వరకు ఉన్న ప్రధాన మురుగుకాలువల్లో ఎక్స్‌కవేటర్ సహాయంతో పూ డికను తొలగించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కాలువల్లో జమ్ము, చెత్త చెదారం పేరుకుపోవడంతో వర్షపు నీరు సరిగా ప్రవహించకపోవడంతో బెస్త కాలనీ,అరుంధతి నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే చెన్నూరు సబ్‌స్టేషన్ పరిసరాల్లో కూడా వర్షపు నీరు నిల్వ ఉండడంతో అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. మొందా తుఫాను ప్రభావంతో రాబోయే రోజుల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యగా కాలువల రెండు కాలువలలో పూడిక తీయించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఈచర్యలపై రెండు కాలనీలవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కార్తిక తొలి సోమవారం సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో గల మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం కోతి సమాధి వద్ద కాశీ విశ్వేశ్వర ఆలయం నామాల గుండు పంచలింగాలకోన శివాలయాలలో భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే ఆలయాలకు భక్తులు బారులు తీరారు. పరమేశ్వరునికి పంచామృతాభిషేకం సహస్రనామార్చన బిల్వార్చన భస్మార్చన తదితర పూజ కైంకర్యాల అనంతరం పరమ శివుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు కార్తీక మాస విశేషాలు భక్తులకు వివరిస్తూ కార్తీక సోమవారం రోజున చన్నీటి స్నానం, దీపారాధన, శివునికి అభిషేకం, శివపురాణం పఠించడం, ఉపవాసం వంటి విశేష పూజలు చేస్తారు. నదీస్నానం చేయడం, దీప దానం చేయడం, జపాలు చేయడం వంటివి చేయడం వల్ల అశ్వమేధ యాగం చేసినంత ఫలితం లభిస్తుందని విశ్వాసం.

**చేయాల్సిన పూజలు**

తెల్లవారుజాము స్నానం: తెల్లవారుజామునే నిద్రలేచి చన్నీటి స్నానం చేయాలి.

దీపారాధన: ఇంటిని శుభ్రం చేసుకుని, పూజ గదిలో శివపార్వతుల చిత్రపటాన్ని అలంకరించుకుని దీపారాధన చేయాలి. శివాలయంలో లేదా తులసి కోట వద్ద కూడా దీపం వెలిగించవచ్చు.

అభిషేకం: చిన్న శివలింగం ఉంటే పంచామృతాలతో అభిషేకం చేయాలి.

పూజ: శివలింగానికి తుమ్మిపూలు, మారేడు దళాలతో శివాష్టోత్తరం చదువుతూ పూజ చేయాలి.

ఉపవాసం: కార్తీక సోమవారం ఉపవాసం ఆచరించాలి.

కార్తీక పురాణం: పూజ తర్వాత కార్తీక పురాణం పఠించడం మంచిది.

నక్షత్ర దర్శనం: సాయంత్రం నక్షత్ర దర్శనం చూసిన తర్వాతే భోజనం చేయాలి.

దీప దానం: ఈ మాసంలో దీప దానానికి విశేష ప్రాముఖ్యత ఉంది.

విశిష్ట ఫలితాలు

ఈ రోజు చేసే స్నానం, దానం, జపం వంటివి అశ్వమేధ యాగం చేసినంత ఫలితాన్ని ఇస్తాయని పండితులు చెబుతారు. ఈ మాసంలో చేసే పూజలు మరియు దానాలకు విశిష్టత ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని క్యాడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

### ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు

**కడప టౌన్,మేజర్ న్యూస్ :** కడప రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్య ను జిల్లా ఏపీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, కార్యదర్శి నిత్యపూజయ్య సోమవారం పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సూపర్వైజర్లకు పి.హెచ్.ఎన్ గా, ఎం.పి.హెచ్.ఎస్(ఎం) వోను ఎం.పి.హెచ్. ఈ.ఓ. లుగా,హెల్త్ ఎడ్యుకేటర్ నుండి డిప్యూటీ డెమో గా, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ నుండి చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ గా ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఇప్పటికే రిటైర్మెంట్ అవుతున్నారని తెలిపారు. ఆర్.డి మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో సీనియార్టీ లిస్ట్ రెడీ చేసి డి బి సి కి పంపిస్తామని త్వరలో న్యాయం చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని ప్రమోషన్స్ చాలా రోజులనుండి పెండింగ్ లో ఉన్నాయని వారికి వెంటనే పదోన్నతి ఇవ్వాలని కోరగా త్వరలో వారికి పదోన్నతి కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ జిల్లా నాయకులు పద్మనాభరావు, కంబదూరు తాలూకా యూనిట్ ట్రెజరర్ మధుబాబు, రాయదుర్గం నాయకులు అది బయమ్మ, మహిళా సిబ్బంది పాల్గొన్నారు

NAME CHANGE

I, MOHAMMAD GOUSE SHAIK-X2877941 (Old Name), S/o. SYED SYED,residing at D.No. 2/937-3-4, Sri Hari Rao Street, Kadapa (P), (M), YSR Kadapa District, A.P-516001. Hereby changed my Name SYED MOHAMMAD GOUSE (New Name) and my Wife Name is SYED RAHAMATHUNNISA. My New Name as SYED MOHAMMAD GOUSE.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీల స్పెషల్ డ్రైవ్

## ట్రాఫిక్ సిఐ హాజ్ వల్లి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రయాణికులు సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చడమే లక్ష్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయడం జరుగుతుందని ట్రాఫిక్ సిఐ హాజ్ వల్లి పేర్కొన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో ఆదివారం రాత్రి ట్రాఫిక్ సి ఐ హజ్ వల్లి తన సిబ్బందితో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీల స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. వాటిలో భాగంగా అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స కిట్ల లభ్యతను పరిశీలించారు. లగేజ్ కంపార్ట్మెంట్లలో మండే పదార్థాలను రవాణా చేయరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు.ప్రధానంగా జిల్లా నుండి విజయవాడ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ తదితర దూర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. డ్రైవర్, స్పేర్ డ్రైవర్ లు ఎవరైనా మద్యం తాగి బస్సు నడుపుతున్నారా అనే దానిపై బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించారు. అతివేగంతో వెళ్లకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేలా బస్సు నడపాలని డ్రైవర్లకు సూచించారు. నిద్రమత్తు అనిపిస్తే డ్రైవర్ లు వాహనం దిగి ఫేస్ వాష్ చేసుకోవాలని పోలీస్ అధికారులు తెలిపారు. ప్రైవేట్ బస్సుల రికార్డులను పరిశీలించారు. ఆర్.టి.ఓ కార్యాలయం నుండి తీసుకున్న అనుమతి పత్రాలను చూసి వాటిలో సీటింగ్ కెపాసిటీ మేరకు ప్రయాణికులను ఎక్కించుకున్నారా..పరిమితికి మించి ఎక్కించుకున్నారా అనే విషయాలను ఆరా తీశారు. సిట్టింగ్ అనుమతి పొంది బస్సును స్లీపర్ బస్సుగా మార్చారా? అనే అంశాలను పోలీస్ అధికారులు తనిఖీల్లో పరిశీలించారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది ట్రావెల్స్ బస్సు యాజమాన్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎస్టీయు కలసపాడు మండలశాఖ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** నిన్నటి రోజు జరిగిన ఎస్టియు రీజనల్ సర్వసభ్య సమావేశంలో కలసపాడు మండలశాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కలసపాడు మండలశాఖ అధ్యక్షునిగా ఎస్.వి. సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా ఎం.బాలరాజు నాయక్,ఆర్థిక కార్యదర్శిగా పి. గురుప్రసాద్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.అసోసియేట్ అధ్యక్షునిగా వై.నాగిరెడ్డి, గౌరవా ధ్యక్షులుగా ఎం.వి.రమణ, బి.భాస్కర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా ఎస్. కమల్, ఎం. సత్యనారాయణ, వి.ఎస్ సత్యవతి,ఆర్.సి.పీరయ్య, సి.మణిమాల, జి.చెన్నా రెడ్డి, ఒ.విన్సెంట్ రాజు,సెక్రటరీలుగా సి. వీరారెడ్డి, పి.బేబీసరోజ, బి.జయ రామిరెడ్డి, బి. పోతులూరయ్య, జి.జోజిరావు, పి.శ్రీదేవి, జి.మధుసూదన్ రావు, ఎస్.కె.మహబూబ్ చాంద్,జిల్లా కౌన్సిలర్లుగా పి.రమణారెడ్డి, ఎం.శేఖర్ బాబు,బి.ఎన్.వి ప్రసాద్, ఎన్ శివారెడ్డి, వి.వినోద్ కుమార్, కె.శ్రీనివాసులు, కె.వి.సత్యనారాయణ, ఎం.రామకృష్ణారెడ్డి,జి.రమణారెడ్డి. సిపిఎస్ కమిటీ కన్వీనర్ గా డి. గురప్ప,ఎం.టీ.ఎస్ కమిటీ కన్వీనర్ గా జి.వెంకటేశ్వర్ రెడ్డి, మహిళా కమిటీ కన్వీనర్ గా టి.శోభారాణి, కో కన్వీనర్ లుగా వి.రమాదేవి, టి. గౌరీ దేవి,మెంబర్లుగా బి. సౌభాగ్యమ్మ,బి.రాజేశ్వరి, డి.నిర్మలమ్మ, పి. శ్యామల, టి.మంజులాదేవి, ఎం.నాగరాణి, పి. శ్రావణి, స్కూల్ కాంప్లెక్స్ యూనిట్ కార్యదర్శులుగా కే.వీ.భాస్కర్ రెడ్డి,ఎన్.ఆర్.వి క్రీస్తుదారి,బి. రామచంద్రారెడ్డి, ఆర్థిక కమిటీ సభ్యులుగా పి.రాజగోపాల్ రెడ్డి, బి.శివశంకర్ రెడ్డి, కే.శారద, కే.రంగనాయకులు, పి.శివశంకర్,కె.మస్తాన్ బాబులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలోనూ,సంఘ పురోభివృద్ధిలోనూ తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండల ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు.



ఎస్.వి.సత్యనారాయణ-అధ్యక్షుడు | ఎమ్.బాలరాజునాయక్-ప్రధాన కార్యదర్శి | పి.గురుప్రసాద్-ఆర్థికకార్యదర్శి

# వైద్య విద్యను ప్రైవేటీకరిస్తే సుదీర్ఘ పోరాటాలు తప్పవు

## అఖిల భారత విద్యార్థి సంఘం (ఆసియా.)కడప జిల్లా కన్వీనర్ బండి, అనిలకుమార్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వైద్య విద్యను ప్రైవేటీకరిస్తే సుదీర్ఘ పోరాటాలు తప్పవు అని అఖిల భారత విద్యార్థి సంఘం కడప జిల్లా కన్వీనర్ బండి, అనిలకుమార్ తెలిపారు.ప్రపంచం గ్లోబలైజేషన్ దిశగా నడుస్తున్న నేటి రోజుల్లో పి పి విధానం కొంతవరకు ఆహ్వానించదగ్గరే ఇంకా చెప్పాలంటే కమ్యూనిస్టు కంట్రీ గా ఉన్న చైనా సైతం ప్రైవేట్ భాగస్వామ్యంతోనే ప్రపంచంలో వివిధ రంగాలలో అద్భుతాలను సాధించిందనే సత్యం మన కళ్ళ ముందే కనిపిస్తుంది కానీ ప్రజా ప్రయోజనాలతో ఆశించాల్సిన ప్రభుత్వాలు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే సంస్థలను గాని వ్యవస్థలను గాని ప్రైవేట్ పరం చేయడము లేదా అందమైన ముసుగేసి పి పి పి విధానం అంటూ ప్రజలను మభ్య పెట్టే చర్యలు తీసుకోవడం బాధాకరమనిఅన్నారు.ఉదాహరణకు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ ( పిపిపి) విధానంలో ఏర్పాటు చేసి వైద్య విద్యను విస్తరింప చేస్తాము అనడము " బంగారు కత్తితో గొంతు కోసుకున్నట్లు అవుతుంది" మరికొంత లోతుగా విశ్లేషించాలంటే గర్భస్థ శిశువు నుండి అంగన్వాడీల ద్వారా ఆరోగ్యానికి పెద్ద పీఠం వేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వాలకు మరణించే వరకు ప్రతి పౌరుడికి ఆరోగ్యం ప్రాథమిక హక్కు అనేది మరచిపోవడం విడ్డూరంగా ఉంది దీనిని బట్టి చూస్తే ప్రజారోగ్యం అన్నది ప్రజలకు ప్రభుత్వం కల్పించాల్సిన దీర్ఘకాలిక ప్రయోజనం, ఇక రెండవ అంశానికి వస్తే ప్రాథమిక విద్య నుండి ఉన్నత స్థాయి విద్య వరకు మనిషి విద్యార్జన చేస్తే సదరువంశం అంతటితోనే ముగిసిపోదు అని సదరు విద్యార్థి తన అభ్యాస కాలంలో ఆర్జించిన విజ్ఞానాన్ని కొత్త పుంతలను తొక్కిస్తూ సదరు వ్యక్తి జీవితకాలం వినియోగించుకుంటున్నాడనేది సత్యం దీనిని బట్టి చూస్తే పౌరుడికి విద్య కూడా దీర్ఘకాలిక ప్రయోజనమే ప్రస్తుత అంశాన్ని పరిశీలిస్తే వైద్య విద్య అనే అంశంలో పౌరుల దీర్ఘకాలిక ప్రయోజనమైన ప్రజా ఆరోగ్యం మేధో విశృతి రాజ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి ఈ సత్యాన్ని మరచి ప్రభుత్వాలు తమ తాత్కాలిక ప్రయోజనాల కోసం వైద్య విద్యను విస్తరణ పేరుతో పి పి పి ఉచ్చులోకి లాగడం కచ్చితంగా తప్పే అని భారతదేశం నుండి 100 లాదిమంది విద్యార్థులు నేటి సోవియట్ రష్యాలో భాగమైన ఉక్రెయిన్ కు వెళ్లి వైద్య విద్యను అభ్యసించడం సాధారణమైన అంశం ఎందుకంటే విద్యార్థుల వ్యక్తిగత ఖర్చులు మినహాయిస్తే విద్యార్థులు వైద్య విద్య కోసం చెల్లించాల్సిన రుసుము నామ మాత్రం, అదే మన దేశంలో అయితే ప్రైవేట్ గా మెడికల్ సీటు సంపాదిం చాలంటే తక్కువలో తక్కువ 60 నుండి 80 లక్షల వరకు ఉంటుంది కమ్యూనిస్టు కంట్రీ గా ఉండి పెట్టుబడి విధానాలను అవలం బించినప్పటికీ పౌరుల ప్రాథమిక హక్కు అయినా విద్య వైద్యాన్ని మాత్రం అక్కడి ప్రభుత్వాలు తమ చేతుల్లోనే ఉంచుకున్నాయి ఇలాంటి అంశాలన్నీ మర్చిపోయి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త బిచ్చగాడు పొత్తెరగడం అన్న చందంగా వైద్య విద్యను అభివృద్ధి పేరుతో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పి పి పి ) ఊబిలోకి దించడం ఎంతవరకు న్యాయం అనే అంశాన్ని దార్శనికులుగా చెప్పుకునే మన నేతలు మరో మారు పునరాలోచించకపోతే సుదీర్ఘ పోరాటాలకు విద్యార్థి లోకం సిద్ధంగా ఉంది

# నరసరామయ్య పల్లె ప్రాంతాన్ని పరిశీలించిన కమీషనర్ మనోజ్ కుమార్ రెడ్డి



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం కడప నగర పాలక సంస్థ పరిధి49వ డివిజన్ లో ఉన్న నరసరామయ్య గారి పల్లెలో కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి గారు సోమవారం ఉదయం సందర్శించారు.ఈ సందర్భంగా కమిషనర్ స్థానికులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. చెత్త ఆటో ప్రతిరోజూ వస్తుందా, తాగునీటి సమస్యలు ఉన్నాయా వంటి విషయాలను ప్రజలతో నేరుగా ప్రశ్నించి వివరాలు సేకరించారు.ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత ఏ. ఈ.మరియు యస్. ఈ. అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తదుపరి, కమిషనర్ అక్కడి అన్న క్యాంటీన్లను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. క్యాంటీన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ఆహారాన్ని పరిశుభ్రంగా వండడం మరియు నిల్వ చేయడంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కమిషనర్ మనోజ్ రెడ్డి చర్యలను స్థానికులు అభినందించారు.

# పరిసర ప్రాంతాల పరిశుభ్రత మన బాధ్యత

## బి.సి.హాస్టల్ వద్ద కంపచెట్లు తొలగింపు

## కమిషనర్ డి.రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో తమ తమ ఇంటి పరిసరాలలో శుభ్రత పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. వాటిలో భాగంగా సోమవారం పులివెందుల నగరి గుట్ట నందలి బి.సి.హాస్టల్ వద్ద ముళ్ళ చెట్లు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ మల్లికార్జున కమిషనర్ డి.రాముడు దృష్టికి తీసుకురాగా వెంటనే కమిషనర్ స్పందించి పురపాలక సంఘం నకు చెందిన జె సి బి ద్వారా సదరు ముళ్ళ చెట్లను పీకించి వేయడం జరిగినది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు కూడా తమ ఇంటి పరిసర ప్రాంతాలను శుబ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# అంధులకు అన్నదానం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్ట ణములోని శ్రీ వీర నారాయణ స్వామి ఆశ్ర మంలో సోమ వారం అంధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల పట్టణానికి చెందిన చెంచెల సుబ్బ రాయుడు 27వ వర్ధంతిని పురస్క రించుకొని కోడలు రమా, కుమారుడు సుబ్రహ్మణ్యంలు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఏటా తండ్రి వర్ధంతిని పురస్కరించుకొని సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంటానని తెలిపారు. అందులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే దివికి చేరిన తమ తండ్రి ఆత్మకు శాంతి చేకూరుతుందని తాను అభిప్రాయపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు మనుమరాండ్రు సుమతి, రేవతి, శాంతి, జ్యోతి, సుబ్బరాయుడు సోదరుడు పులివెందుల మాజీ సర్పంచ్ సైకిల్ కొండప్ప కుమారుడు శంకర్, ఆశ్రమ నిర్వాహకుడు అనిమెల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు

## బి.ఎడ్ పరీక్షలు ప్రారంభం.. తనిఖీ చేసిన వై.వి.యు వీ.సీ.. బెల్లంకొండ రాజశేఖర్



**పెండ్లిమర్రి,, వై. వి. యు మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయ పరిధిలోని వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలోని 17 కేంద్రాలలో బీఎడ్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను అన్ని కేంద్రాల్లో కలుపుకొని 21, 665 మంది విద్యార్థులు రాస్తున్నారు. తొలిరోజు కడప లోనినాగార్జున డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని వై.వి.యూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను, కేంద్రంలోని పరిసరాలను పరిశీలించారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిబంధనలను అనుసరించి నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొ. కె.ఎస్.వి.కృష్ణారావు వివరిస్తూ రెండు జిల్లాల్లోని అన్ని కేంద్రాల కు విశ్వ విద్యాలయం తరఫున అబ్జర్వర్లను నియమించామని తెలిపారు. అలాగే స్క్వాడ్ బృందాల సభ్యులు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారని వి.సికి వివరించారు.

## దిగువ తంబళ్లపల్లె గ్రామంలో వీదులు బురదమయం బాగుచేయండి మహాప్రభో?



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎగువ తంబళ్లపల్లె, గ్రామపం చాయతీలోని దిగువ తంబళ్లపల్లె గ్రామంలోని చిన్నపాటి వర్షం పడితే చాలు వీధులు జలమయం దిగువ తంబళ్లపల్లె గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు తెల్లగొర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మా గ్రామంలోని చిన్నపాటి వర్షం పడితే చాలు వీధులలో తిరగడానికి పలు ఇబ్బందులు ఎదుర్కొం టూన్నమని, వర్షం కురిస్తే చాలు గ్రామం బురదమయంగా మారడంతో పాటు చిన్న పిల్లలు వృద్దులు ప్రజలు బయట తిరగాలంటే చాలా కష్టంగా ఉందని మా గ్రామ సమస్యలను పట్టించు కోవడం లేదని గ్రామస్తులు అవేదనవ్యక్తం చేస్తున్నారని దయవుంచి సంబంధించిన అధికారులు మా గ్రామంలోని విధుల లోడ్రైనేజీ ఏర్పాటు చేసి సమస్య తీర్చాలని స్థానిక గ్రామ ప్రజల సహకారం తో మా గ్రామ విధులు సక్రమంగా లేనందున ఏ ఒక్కరూ పట్టి ంచు కోలేదు. ఇప్పటి కైనా తమ గ్రామ ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రజా ప్రతినిధులు గానీ గ్రామ స్థాయి అధికారులు గానీ వెంటనే చర్యలు తీసు కోవాలని ఆయన మీడియా అధికారులను కోరారు. మా గ్రామ సమస్యల పట్ల వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.

## భగవంతుని శ్లోకాలు - సంస్కారం పై శిక్షణ కార్యక్రమం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామం బైపాస్ రోడ్డు సమీ పంలో కొలువై ఉన్న గంగమ్మ ఆలయంలో సోమవారం సాయంకాల సమయాన విద్యార్థిని విద్యార్థులచే భగవంతుని శ్లోకాలు సంస్కరణ పై శిక్షణ కార్యక్రమాలు మాస్టర్ మెడ సునీత శివపార్వతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్లు మాట్లాడుతూ ప్రతి రెండవ శని వారం మరియు సెలవు దినాలలో బాల బాలికలలో భగవంతుని శ్లోకాలు సంస్కరణ పై అవగాహన కలుగుతుందని ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ అవకాశాలను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మాస్టర్లు పాల్గొన్నారు.

# కోటి సంతకాలతో ప్రజా ఉద్యమం

### అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కూటమి కుట్రలను తిప్పికొడదాం

### మెడికల్ కళాశాల ప్రైవేటుకరణను అడ్డుకుందాం - గడపగడపలో వైసిపి నాయకులు

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** కోటి సంతకాలతో కూటమి కుట్రలను తిప్పికొడదామని,వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందామని , సింహాద్రిపురం మండల వైసిపి అధ్యక్షుడు సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ,సింహాద్రిపురం మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి హృషీకేశవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి ,వైసిపి నాయకులుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా,కోటి సంతకాల సేకరణలో పులివెందుల తాలూకా సింహాద్రిపురం మండలం లోమడ గ్రామం నందు వైసిపి మైనారిటీ అధ్యక్షుడు బషీర్, అబ్సర్వర్స్, చవ్వరిపల్లె ద్వారాకనాథ్ రెడ్డి , కసునూరు ప్రసాద్ రెడ్డి, లోమడ వైస్సార్సీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ప్రతి గడపగడపకు వెళ్లి ముఖా ముఖిగా మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ అడ్డుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి,



జగన్మోహన్ రెడ్డి చేపడుతున్నటువంటి ప్రజా ఉద్యమానికి మద్దతు కోటి సంతకాల సేకరణ నిర్వహించడం జరుగుతుందని,అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కూటమి కుట్రలను తిప్పికొడదాం అని ప్రజలకు పిలుపునిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వైసీపీ నాయకులు లోమడ మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోపట్నుతలలో కోటి సంతకాల సేకరణల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని లోపట్నుతల గ్రామంలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కూటమి ప్రభుత్వ నిర్ణయం అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ లో భాగంగా ప్రజా ఉద్యమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని లింగాల మండలంలో ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమం నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బాబుల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజీవ్ రెడ్డి,చంద్ర మోహన్ రెడ్డి, కొండప్ప, బ్రహ్మానందం రెడ్డి, గంగాధర్, సుదర్శన్ రెడ్డి,రాము గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. లింగాల మండలం లోపట్నుతలలో గ్రామంలో వైస్సార్సీపీ మండలాధ్యక్షుడు బాబురెడ్డి అద్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం మొదలయింది. లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని పార్నపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు రాఘవయ్య, సర్పంచ్ బోనాల సుబ్బయ్య, వెంకటపతి, ఆశోక్ , జయకుమార్, బహదూర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైసిపి నాయకులు ప్రజలతో ముఖాముఖిగా



మాట్లాడుతూ వైసిపి హయాంలో ప్రజా ప్రయోజనార్థం తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆశయంతో ప్రారంభించడమే కాకుండా 5 కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వచ్చారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రైతు సంఘము అధ్యక్షుడు సా రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, వెలిదండ్ల,మల్లేశ్వర రెడ్డి,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వివేక్, బి ల్ ఏ,నియోజకవర్గ అధ్యక్షుడు చప్పిడి నాగేంద్ర రెడ్డి, పెద్దకుడాల కృష్ణారెడ్డి, అనిల్, చంద్రశేఖర్ రెడ్డి, మండల ఐ టీ, వింగ్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా" తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉండండి

### - మండల అధికారులకు మండల ప్రత్యేక అధికారి ఇదియాతుల్లా

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మొంథా" తుఫాన్ విపత్తు నేపథ్యంలో జిల్లాలో సోమ, మంగళ భారీ వర్షాలు కురువనున్నాయని తుఫాన్ ను ఎదుర్కొనేందుకు మండల అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండాలని మండల ప్రత్యేక అధికారి ఇదియాతుల్లా అధికారులను ఆదేశించారు. "మొంథా" తుఫాను ఎదుర్కొనేం దుకు తీసుకుంటున్న చర్యలపై మండల తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి, ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి, ఇతర మండల అధికారులతోకలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ "మొంథా" తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం గా ఉన్నదన్నారు. సోమ,మంగళవారం రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్థవంతంగా విపత్తు నుఎదుర్కొనేందుకు వివిధ శాఖల వారీ గారూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేయాలన్నారు. "మొంథా" తుఫాన్ ప్రభావం వల్ల మండలంలో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నరు. మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో తాహసిల్దార్ ఎంపీడీవో పూర్తి స్థాయి లో పర్యవేక్షించాలన్నారు. గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు, ఆహార సరఫరా, విద్యుత్, వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు, వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలనన్నారు. అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది



24 గంటలు వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలనన్నారు. ఈ విపత్తు నేపథ్యం లో పూర్తి స్థాయి లో మండల యంత్రాంగం పూర్తి సన్నద్ధం గా ఉంటూ మండల స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి, సిబ్బంది సమష్టి కృషితో పనిచేస్తూ.. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. భారీ వర్షాల వలన అన్ని గ్రామాల్లో మంచినీరు, పారిశుధ్యంపై పంచాయతీ అధికారి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు.. చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్లలో భద్రపరుచుకోవాలన్నారు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహశీల్దార్లు. ఎంపీడీవోలు లతో పాటు.. సంబందిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధం గా ఉండాలన్నారు. పీఆర్, ఆర్ %డ% బి, గ్రామీణ నీటి పారుదల శాఖ, ట్రాన్స్కో, రెవిన్యూ, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఎంఈఓ భాస్కర్, విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్, వెలుగు సిసి అమర్నాథరెడ్డి, హౌసింగ్ సిబ్బంది రమణ,అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కోలాప్రసాద్ జన్మదిన దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

## దీనజన బాంధవుడు కోలాప్రసాద్ నిస్వార్ధ ప్రజాసేవకుడు - వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ రఘునాథరెడ్డి





**పులివెందుల మేజర్‌న్యూస్ :** సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికోసం, అనాధ, పేద, వికలాంగుల దీనజనోద్ధరణ సేవ కొరకు తన జీవితాన్ని అంకితం చేసి, నిత్యం సమాజసేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న కేపీ ఫౌండేషన్ చైర్మన్ కోలా ప్రసాద్ పరిపూర్ణుడైన సేవకుడని, ఆయన జన్మదినం అభాగ్యులకు పర్వదినమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి పేర్కొన్నారు.కేపీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోలాప్రసాద్ 46వజన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పాస్టర్లు, కేపీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన కేక్ కట్ చేసి దివ్యంగులకు అందించారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వికలాంగుల సంఘం సభ్యులు కోలా ప్రసాద్ ను దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. తనపుట్టినరోజును పురస్కరించుకొని కోలా ప్రసాద్ ఈ సందర్భంగా 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు 30 వేల రూపాయలకు పైగా విలువచేసే నిత్యవసర సరుకులు వితరణగా అందించారు. కోలా ప్రసాద్ 46వ జయంతి సందర్భంగా పులివెందులలోని అంధుల ఆశ్రమం, నగరిగుట్టలోని నిరాశ్రయుల వసతి గృహం, చిన్నరంగాపురం లోని లీలావతి వృద్ధాశ్రమం, లింగాల సమీపంలోని దీనబంధు ఆశ్రమాలలో కెపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన సేవాకార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రసాద్ జన్మదిన సందర్భంగా పులివెందులలోని వివిధ సేవా సంస్థలలో వివిధ రూపాలలో ప్రజాహిత కార్యక్రమాలునిర్వహించినందుకు స్వచ్ఛంద సంస్థలు హర్షం వ్యక్తం చేస్తూ, కేపీ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి శీలం సునీల్ కుమార్,కేపీఫౌండేషన్ చైర్మన్ కోలాప్రసాద్, ఆయన తండ్రి ప్రకాశం, కుమారులు పండు, జాయ్, పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రశాంత్, కృప రాజ్, ఉదయ్, డేవిడ్, దేవా, క్రాంతి రాజు, కేపీ ఫౌండేషన్ యూత్ తరుణ్, అశోక్, మణి, ప్రకాష్, విజయ్, శ్యామ్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

## పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ ను పరిశీలించిన (హెచ్,ఎల్,సి,) చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ ను పరిశీలించిన (హెచ్,ఎల్,సి,) చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మొంథా తుఫాను ముప్పును దృష్టిలో ఉంచుకుని, ఆయన పరిశీలించారు.చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫాను ముంచుకువస్తున్న తరుణంలో, లోతట్టు ప్రాంతాల ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం. రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కావున ఈ నేపథ్యంలో, రిజర్వాయర్‌కు వరద ఉధృతి పెరిగే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రిజర్వాయర్ పరిస్థితిని జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో అయన పరిశీలించము అన్నారు.అలాగే అవసరమైతే వరద ఎక్కువైతే అత్యవసరంగా నీటిని దిగువకు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నాము అన్నారు.దిగువ ప్రాంతాలలో నివసించే ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.అని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ (హెచ్,ఎల్,సి )చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ అధ్యక్షులు యమ్మనూరు విశ్వనాథ రెడ్డి, లింగాల మండల సింగిల్ విండో చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుందరీకరణ పనులను పరిశీలించిన కమిషనర్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** రాబోయే కడప పెద్ద దర్గా ఊరుసు ఉత్సవాలను పురస్కరించుకొని, కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి సోమవారం నగరంలోని పెద్ద దర్గాకు వెళ్లే మార్గాల సుందరీకరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాసపేట సర్కిల్ నుండి కాలినడకన ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పెద్ద దుర్గా వరకు జరుగుతున్న డ్రెయినేజ్ మరమ్మత్తులు, రోడ్లలో ఉన్న గుంతలు , పెండింగ్‌లో ఉన్న పనులను పరిశీలించి వాటిని తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వై.వి. స్ట్రీట్ వన్ టౌన్ సర్కిల్ వద్ద ఉన్న సమస్యలను పరిశీలించి, అవి త్వరితగతిన పరిష్కరించాలంటూ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ రాకేష్ చంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు విజయ్ కుమార్, ధనలక్ష్మి, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

### ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** తుఫాను కారణంగా కడప నగరంలో పడుతున్న వర్షాల కారణంగా మురుగునీరు రహదారుల పైకి రాకుండా ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని కడప నగరపాలక ప్రజా వైద్యధికారి సౌదాగిరి రమేష్ సానిటరీ అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నగర పర్యటనలో భాగంగా సౌత్ జోన్, వెస్ట్ జోన్, లలో పారిశుధ్య కార్మికులకు తుఫాన్ కారణంగా పెద్ద కాలువలలో ఎక్కడైనా చెత్త పేరుకుపోయి ఉన్నట్లయితే పై అధికారులకు తెలిపి సమస్య పరిష్కారం చేసేందుకు మీవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని కాలువలలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. చెత్త కుప్పలు పూర్తిగా వాహనాలలో ఎక్కించిన తర్వాత ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ తప్పనిసరిగా చల్లాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అంటూ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

### మండల ప్రత్యేక అధికారి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పోరుమామిళ్ల మండల ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ ఆదిశేషిరెడ్డి పేర్కొన్నారు. మొంథా తుఫాన్ అప్రమత్తతపై ఆయన సోమవారం మధ్యాహ్నం పోరుమామిళ్లలోని స్త్రీ శక్తి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుఫాన్ అప్రమత్తతపై ఇప్పటికే ముందస్తు జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకుందన్నారు. గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు వంటి అంశాలపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. చెరువులు, కాలువలు, చెక్ డాములు వద్ద నిరంతరము అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే అవసరమైనచోట్ల తుఫాను పునరావాస కేంద్రాలను గుర్తించి ఉంచుకోవాలన్నారు. సచివాలయాల్లోని సిబ్బంది ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని సూచించారు. రెవిన్యూ మండల పరిషత్ అధికారులు కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్లు ఏర్పాటు చేశారని, అవసరమైన వారు వినియోగించుకోవాలని చెప్పారు. ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే హెల్ప్ లైన్ ద్వారా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# భాగవత పండితులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్న తులసిరెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని పార్నపల్లి కోనమల్లేశ్వర సన్నిధిలో భాగవత సప్తాహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తులసి రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సోపానమని ,భాగవత సప్తాహం లో పాల్గొంటున్న భాగవతులకు ప్రభుత్వం కళాకారుల పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే అంగట్లో అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడని అన్నారు. ఈ నేపథ్యంలో ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగించే ప్రశాంతి నిలయాలు ఆధ్యాత్మిక క్షేత్రాలు అన్నారు. పురాణ ఇతిహాసాలైన రామాయణం ,మహాభారతం ,మహాభాగవతం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని ,నిత్య చైతన్య దిక్సూచికలని అన్నారు. ఒక ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో రామాయణము ద్వారా వాల్మీకి మహర్షి సమాజానికి చూపించాడు. ధర్మార్థ కామ మోక్షాలను మానవునికి బోధించే నీతి శాస్త్రమే మహాభారతం అన్నారు.సంస్కృతంలో వ్యాసమహర్షి ,తెలుగులో మహాకవి బమ్మెర పోతనామాత్యుడు రచించిన మహాభాగవతం మోక్షశాస్త్రమని తులసి రెడ్డి అన్నారు.ధృవుడు,ప్రహ్లాదుడు, అంబరీష్యుడు, ముచి కుందుడు ,కుచేలుడు మొదలగు భాగవతోత్తముల కథల ద్వారా ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రమే శ్రీమద్భాగవతం. శ్రీమన్నారాయణ ని దశావతారాల గాథా వర్ణన వైభవమే భాగవతం అన్నారు.నిరంతరం అనేకమంది భాగవతులు భాగవత సప్తాహం కార్యక్రమంలో పాల్గొంటూ ఆధ్యాత్మిక భావాలను ,ప్రశాంతి కిరణాలను సమాజంలో ప్రసరింప చేస్తున్నారు. వీరిని గుర్తించి కళాకారులకు పెన్షన్ ఇచ్చినట్లుగానే భాగవతులకు కూడా కళాకారుల పెన్షన్ సౌకర్యం కల్పించాలని తులసిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాగవతులు బాలకృష్ణారెడ్డి కంచిరెడ్డి ,నరేంద్ర, లక్ష్మీదేవమ్మ ,నాగభూషణం ,నాగేశ్వర్రెడ్డి ,రమణా నాయుడు, చిన్నారెడ్డి ,వెంకటరమణ ,రామకృష్ణ నాయుడు ,సుధాకర్ నాయుడు ,శంకర్ రెడ్డి ,నూర్ భాషా ,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చిన్నకోట్ల నాగరాజు ,షఫీ అలియాస్ కారం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలి

### -ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాలతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్చలు జరపాలని, సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రీజియన్ సర్వసభ్య సమావేశం రీజియన్ కో కన్వీనర్ మస్తాన్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా విద్యారంగం పాఠశాల విద్యాశాఖ ప్రయోగాలకు నెలవుగా మారిందని అన్నారు. తిరోగమన విద్య విధానాలు ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని బలహీనపరుస్తూ ఉపాధ్యాయుల సంఖ్యను కుధిస్తూ ప్రైవేటు కార్పొరేట్ కు ఊతమిచ్చేలా ప్రభుత్వ విధానాలు ఉండడం ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో మంచి జరుగుతుందని ఆశించామని ఎటువంటి అనుకూల నిర్ణయాలకు ఇంతవరకు వెలువడ లేదని ఉపాధ్యాయులు ఈ రాష్ట్రంలో అశాంతితో అసహనంతో ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ దశలో చర్చలకు ఉపాధ్యాయ సంఘాలను పిలిచి సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించాలని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని గతంలో ఇచ్చిన జీవో నెంబరు 51 కట్టుబడి ఉండాలని కోరారు. వివిధ అనారోగ్య, ప్రమాదాల కారణాలతో మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు సత్వరం చేపట్టడానికి వీలుగా నిబంధనలను సవరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐదు మండలాలకు సంబంధించి నూతన మండల కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర నాయకులు సురేష్ బాబు, బాల గంగిరెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్, భాష సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్లు భాస్కర్ ,శివారెడ్డి, శంకర్ రెడ్డి లతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యుల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ - ఆంటీ ర్యాగింగ్ మీద అవగాహన సదస్సు

### ర్యాగింగ్ ఒక నేరం, స్నేహం ఒక విలువ."

### పులివెందుల అర్బన్ ఎస్.ఐ. సుభాన్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ మరియు ఆంటీ ర్యాగింగ్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల అర్బన్ ఎస్.ఐ. సుభాన్ మరియు హెడ్ కానిస్టేబుల్ శ్రీ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మన కాలేజీలో విద్యా వాతావరణం స్నేహపూర్వకంగా, ప్రేరణాత్మకంగా ఉండాలంటే ప్రతి ఒక్కరమూ బాధ్యతగా వ్యవహరించాలి. కానీ కొందరు విద్యార్థులు సరదా పేరుతో చేసే ర్యాగింగ్ అనే ఆచారం కొత్త విద్యార్థులపై భయాన్ని, అవమానాన్ని కలిగించే పనిగా మారుతోంది. ఇది సరదా కాదు ృ ఒక పెద్ద నేరం.ర్యాగింగ్ వల్ల కొంతమంది విద్యార్థులు మానసికంగా బాధపడతారు, చదువుపై ఆసక్తి కోల్పోతారు. భారత ప్రభుత్వం మరియు విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ యూ జి సి ర్యాగింగ్‌ను కఠినంగా నిషేధించింది. ర్యాగింగ్ చేసిన వారికి కాలేజీ నుండి తొలగింపు, కేసు నమోదు, జైలు శిక్ష వంటి తీవ్రమైన శిక్షలు ఉంటాయి.మనందరం స్నేహపూర్వకంగా కొత్త విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించాలి. వారికి సహాయం చేయాలి, ప్రోత్సహించాలి. ఇది నిజమైన సీనియర్ విద్యార్థి లక్షణం. ర్యాగింగ్ చేయడం కాదు, సహాయహస్తం అందించడం మన గొప్పతనం.చివరిగా, మనమంతా ఈ మాటను గుండెల్లో దించుకోవాలి ృ"ర్యాగింగ్ ఒక నేరం, స్నేహం ఒక విలువ."మన కాలేజీని ర్యాగింగ్ రహితంగా మార్చి, స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పుదాం.ఈ రోజుల్లో ప్రపంచం మొత్తం డిజిటల్ రూపం దాల్చింది. ఇంటర్నెట్, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా మన జీవన విధానంలో భాగమయ్యాయి. కానీ ఈ సౌకర్యాల వెనుక దాగి ఉన్న ప్రమాదం సైబర్ క్రైమ్.సైబర్ నేరం అంటే కంప్యూటర్, మొబైల్ లేదా ఇంటర్నెట్ ద్వారా జరిగే ఒక క్రైమ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా ఎన్నికైన బి కోడురు ఎస్టీయు మండలశాఖ కార్యవర్గం

### బి.కోడూరు మండలశాఖ అధ్యక్ష,ప్రధాన,ఆర్థిక కార్యదర్శులుగా బి.శ్రీనివాసులు, బి.నాగసుబ్బారెడ్డి,ఎస్.శ్రీనివాసులు..

**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** ఏకగ్రీవంగా ఎన్నికైన బి కోడురు ఎస్టీయు మండల శాఖకార్యవర్గంఏకగ్రీవంగా ఎన్నికై నట్లు తెలిపారు. బి.కోడూరు మండలశాఖ అధ్యక్ష,ప్రధాన,ఆర్థిక కార్యదర్శులుగా బి.శ్రీనివాసులు, బి.నాగసుబ్బారెడ్డి,ఎస్.శ్రీనివాసులు.. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రీజనల్ కన్వీనర్ వి.వి. క్రిష్ణారెడ్డి, జిల్లాకార్యవర్గసభ్యులు బి.వెంకటరామయ్య,ఎస్.రాజగోపాల్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం రోజున జరిగిన ఎస్టియు రీజనల్ సర్వసభ్య సమా వేశంలో ఈఎన్నిక జరిగినట్లు వారు తెలిపారు.అదేవిధంగా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,ఆర్థిక కమిటీసభ్యులు, జిల్లాకౌన్సిలర్లుగా పలువురిని ఎన్నుకున్నట్లు తెలిపారు.ఎన్నికైన నూతన ప్రధాన బాధ్యులు మాట్లాడుతూ బి.కోడూరు మండలంలోని ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తమ శాయశక్తులకృషిచేస్తామన్నారు.ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం జరిగేఉద్యమాలు,పోరాటాలు,ధర్నాలలో పాల్గొని ఉపాధ్యాయులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు



ఎస్.శ్రీనివాసులు– ఆర్థికకార్యదర్శి | బి.నాగసుబ్బారెడ్డి– ప్రధానకార్యదర్శి | బి.శ్రీనివాసులు– అధ్యక్షుడు

## ఘనంగా శివునికి పాలాభిషేకాలు

### - భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

### - పలు దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులోని శివాలయం తో పాటు, గొల్లపల్లె, పెద్ద సింగన పల్లె , గుడిపాడు, చింతకుంట , పుల్లా రెడ్డిపేట , కానగూడూరు , ఇడమడక, గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద గల గుండాల ఈశ్వర స్వామి, తదితర శివాలయాలలో ఉదయం నుంచి భక్తులు వేకువజామున శివాలయాలకు చేరుకొని స్వామివారికి దీపంతులు వెలిగించి నైవేద్యాలు, కయా కర్పూరం , ముక్కుబడులు చెల్లించుకున్నారు. చాలా దేవాలయాల యందు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు నిర్వహి ంచారు. రాత్రికి శివాలయాల యందు హరిభజన నిర్వహించారు. హిందూ మతంలో కార్తీక మాసం ప్రత్యేకమైనది. సాక్షాత్తు భగవంతుడు శివునికి పరమపవిత్రమైన మాసం ఇది. ఈ కార్తీక మాస నెలలో సోమవారం నాడు ఉపవాసం ఉండి భగవంతుని పూజించి దానధర్మలు చేసినవారికి పాపాల నుంచి విముక్తి లభించడమే కాకుండా మోక్షం లభిస్తుందని అంటారు. కార్తీక మాసం సోమవారం నాడు ప్రారంభం అయితే అది ఒక విశేషం. సోమవారం పూట కార్తీక మాస ప్రారంభం శుభఫలితాలకు సంకేతమని పురోహితులు చెబుతున్నారు. అందుచేత కార్తీక సోమవారం శివాలయాలను దర్శించడం చాలా మంచిది.ఈ వారంలో ముత్తైదువులు భక్తిశ్రద్ధలతో శివునిని కొలిస్తే మాంగళ్య భాగ్యం చేకూరుతుందని విశ్వాసం. ఇంకా చెప్పాలంటే ఈ సోమవారాల్లో శైవభక్తులు నిష్ఠనియమాలతో శివునిని ఆరాధిస్తారు. సోమవారం సూర్యోదయానికి పూర్వమే బ్రహ్మీముహూర్తమున స్నానమాచరించి "హరహరశంభో" అంటూ శివుణ్ణి స్తుతిస్తే పాపాల నుంచి విముక్తి లభించడంతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయి.ఈ మాసమంతా ఉపవాసముండి శివునిని కొలిస్తే కైలాస వాసం సిద్ధిస్తుందని శాస్త్రోక్తం.దీనినే కార్తీక నత్తాలు అంటారు. సోమవారం ఉదయం స్నానాదికార్యక్రమాలను పూర్తి చేసుకుని, పొడిబట్టలు ధరించి మొదటగా దీపారాధన చేయాలి. అనంతరం శివునికి రుద్రాభిషేకం చేయించి శివవ్రత నియమాలను పాటించాలి.విధంగా చేయడం ద్వారా నిత్య సిరిసంపదలతో, సుఖసౌఖ్యాలతో వర్ధిల్లుతారని విశ్వాసం.

## పండ్ల తోటలు,సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్‌పై రైతులకు అవగాహన



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని కొక్కరాయపల్లి, చెన్నూరు, శివాలపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా 100 శాతం ఉచితంగా పండ్ల తోటల పెంపకం,సోక్ పిట్స్,కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు పై ఇంటింటి సర్వే ఏపీవో శైలజ ఆధ్వర్యంలో ఉపాధి సిబ్బందితో కలిసి చేపట్టారు.ఈ సందర్భంగా ఏపీవో,టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్లు రైతులకు మరియు ఉపాధి హామీ శ్రామికులకు అవగాహన కల్పించారు.పండ్ల తోటల సంరక్షణ,నేల తేమ నిల్వ కోసం సోక్ పిట్స్ ఏర్పాటు ప్రయోజనాలను వివరించారు. సేంద్రియ ఎరువుల తయారీకి ఉపయోగపడే కంపోస్ట్ పిట్స్ ప్రాముఖ్యతను కూడా తెలియజేశారు.

## అవినీతి నిర్మూలనపై ప్రతిన



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని డాక్టర్ ఎం.వి.ఆర్ రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏపీ ఎస్ పి ఎఫ్) ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలన పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి చేత ప్రతిన చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరిశ్రమ సీఈ వాసుదేవరావు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్టీపీపీ ఎస్ ఇ సోమశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ కృష్ణయ్య, మేనేజర్ సిద్దయ్య, విజిలెన్స్ సిఐ నారాయణ యాదవ్, ఎస్ ఈ లు ఇంజనీర్ ఎంప్లాయిస్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుంకేసుల గ్రామంలో కోటి సంతకాల సేకరణ



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలం సుంకేసుల గ్రామంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీక నిలుపుదల చేయాలని కోటి సంతకాల సేకరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమ పరిశీలకులు మార్కెట్ యార్డ్ ఎక్స్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, రాంకోటి రెడ్డి, చంద్రమౌళి, పవన్ కుమార్ రెడ్డి, మైనారిటీ నాయకులు ముల్లా బషీర్, అన్నం సురేష్, సోషల్ మీడియా విభాగం ముల్లా బిలాల్, కృష్ణ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీ ప్రైవేటీక నిలుపుదల చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాలతో కూటలను తిప్పి కొడదామని, మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్తు అని, ప్రజా ఉద్యమ కార్యక్రమానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని గడపగడపకు వెళ్లి సంతకాల సేకరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధనారీశ్వరుడిగా గవిమల్లేశ్వరస్వామి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దుర్గా గవిమల్లేశ్వరస్వామి, అర్ధనారీశ్వరుడిగా భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ ఛైర్మన్ పి.రాఘువేంద్ర ప్రసాద్ వెల్లడించారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా ఆలయ అర్చకుడు దుర్భాక ప్రసాద్ శర్మ నైతృత్వంలో గవిమల్లేశ్వరస్వామికీ అభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. అలాగే ప్రత్యేక అలం కరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. స్వామి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు.

# కమలాపురం సబ్‌స్టేషన్ పరిధిలో కబ్జా యత్నం

### పిల్లర్ల కోసం 9 గుంతలు తవ్వి స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నం

### ఫిర్యాదుతో పోలీసుల దృష్టికి ఘటన



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని విలువైన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఘటన వెలుగులోకి వచ్చింది, సబ్‌స్టేషన్ పరిధిలోని భూమిని చదును చేసి, పిల్లర్ల కోసం తొమ్మిది గుంతలు తవ్వినట్లు సమా చారం, నాలుగు లైన్‌ల రహదారి విస్తరణతో ఆ ప్రాంత భూమి విలువ పెరగడంతో కబ్జాకు ప్రయత్నం జరిగినట్లు సమాచారం, ఈ ఘటనను విద్యుత్ విభాగం ఏడి పరి శీలించారు, సబ్‌స్టేషన్ సిబ్బంది తమ స్థలంలో గుంతలు తవ్వారని గుర్తించి వెంటనే వాటిని పూడ్చేశారు, తరువాత సబ్‌స్టేషన్ సిబ్బంది ఈ విషయమై కమలాపురం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారని సమాచారం తెలియాల్సి ఉంది.

# పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### రోడ్డు భవనాల శాఖ ఇఇ ఎం.కే.మాధవి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రోడ్డు పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టని రోడ్డు భవనాల శాఖ ఇఇ ఎం.కే. మాధవి ఆదేశించారు. సోమవారం వేంప ల్లెలోని పులివెందుల-కడప ప్రధానమైన రోడ్డు పనులను పరిశీలించారు. అలాగే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చేందుకు ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి తక్కెల షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు..!



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానము నందు కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భముగా ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం పురస్కరించుకొని అమ్మవారికి వెండి కలశం చెంబులిచ్చిన దాతలచే ఆర్యవైశ్య కొత్తగా సంఘం ఆధ్వర్యంలో వారిచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా దాతలు ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ పటిస్తూ శివనామ స్మరణతో భక్తిశ్రద్ధలతోమహా శివలింగానికి అదేవిధంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వెండి విగ్రహముపై నవగంగా నదుల నుంచితెప్పించిన పవిత్ర గంగా జలముతో అదేవిధంగా పాలతో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో పూజ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులుస్వామివారికి భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవముగా పూజకార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు దాతల నామ గోత్రాలను పట్టిస్తూ శివలింగ అష్టోత్తరాలనడుమ పూజా కార్యక్రమాని నిర్వహించారు. పూజ కార్యక్రమంఅనంతరం భక్తులు స్వామి వారికి కాయా కర్పూరం అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించిన అనంతరం ఆర్యవైశ్య వర్ధక సంఘం ఆధ్వర్యంలో ఉభయ దాతలకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంగం కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# దైవ భక్తితో మానవ జన్మ సార్ధకత చేసుకోవాలి - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

### అగస్త్యేశ్వరాలయ అభివృద్ధికి కట్టుబడి వున్నాం - ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: దైవ భక్తితో మానవ జన్మ సార్ధకత చేసుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచించారు. సోమవారం పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం నూతన పాలకమండలి ఛైర్మన్ గా వంగల నారాయణ రెడ్డి, పాలకమండలి సభ్యులుగా అవ్వారు చిన్న వెంకటరమణ, లక్ష్మీదేవి, వి. సుభాషిణి, బి మాధవి, కట్టమీది జయవర్ధన్ రెడ్డి, పాలకట్ శంకర్ కుమార్, సోమా తిరుమల నాథ్, ఉట్టి వెంకటలక్ష్మి, దేవరశెట్టి శివ నాగేళ్ల నాగ విక్రాంత్, కేశేపల్లి కాంతమ్మ, ఎక్స్ ఆఫీషియో మెంబర్ గా తరిమెల మహేశ్వర శర్మలతో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి జె. వెంకటసుబ్బయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం ఎంతో పురాతనమైనది, మహిమాన్వితమైనదని, సాక్షాత్తు అగస్త్య మహాముని ఇక్కడి మూలవిరాట్టును ప్రతిష్టించారని వివరించారు. ఇటువంటి ఆలయం ఛైర్మన్, ధర్మకర్త లుగా ప్రమాణ స్వీకారం చేసిన వీరంతా గత పాలకమండలి సభ్యులులానే అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంగల నారాయణ రెడ్డి నే ఎన్నుకోవడానికి గల కారణం అడిగినప్పుడు తాను ఆయన గత కొన్ని సంవత్సరాలుగా చేయించిన తిరుమల పాదయాత్ర ను తెలిపితే ఆయన కూడా సంతోషించారని తెలిపారు. ఆలయ ఛైర్మన్, ఈఓ, ధర్మకర్తల మండలి కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి, సభ్యులు మాట్లాడుతూ శివాలయం అభివృద్ధికి కట్టుబడి వున్నామని తెలిపారు. గత పాలకమండలి సభ్యులకు తీసిపోని విధంగా అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కడప జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు సీఎం సురేష్ నాయుడు, ముక్తియార్, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అసం రఘురామిరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, ఆర్యవైశ్య భూశెట్టి రామ్మోహన్, టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ ప్రెసిడెంట్ బొగ్గుల సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు బేపారి జాకీర్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర రెడ్డి, ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర బాబు, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, రసూల్ గౌస్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కడప రిమ్స్ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు




కడప రిమ్స్, మేజర్‌న్యూస్ : కడప రిమ్స్ ఆవరణంలో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రము / జిల్లా బాల భవిత కేంద్రములో సోమవారం నాడు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌ. డా. సి. యామిని సూచనలతో, గౌ. శ్రీ ఎస్. బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు ఈ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, "పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఎదుగుదల లోపాలు ఉంటే, తల్లిదండ్రులు జిల్లా సత్వర చికిత్స కేంద్రము వంటి సదుపాయాలను తప్పక వినియోగించుకోవాలి. ప్రత్యేక పిల్లలు సమాజంలో ఉన్నత స్థానాలను సాధిస్తున్నారు. వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత," అని అన్నారు. అలాగే ఆయన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) ప్రవేశపెట్టిన "బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024" మరియు "మానసిక అనారోగ్యం, మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024" వివరాలు తెలియజేశారు. వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ 15100, చైల్డ్‌లైన్ 1098, దివ్యాంగజన్ హెల్ప్‌లైన్ 14456 వంటి సేవలపై అవగాహన కల్పించారు. అంతేకాక, వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్, ట్రాన్స్‌జెండర్ అండ్ సీనియర్ సిటిజన్స్ విభాగం సహకారంతో డాక్టర్లు ఇద్దరికీ చెవిటి పరీక్షలు నిర్వహించి, ఇద్దరికీ హియరింగ్ మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ సూపరింటెండెంట్, సత్వర చికిత్స కేంద్రం వైద్యులు, సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# జర్మనీలో ఉద్యోగ దరఖాస్తులకు ఆహ్వానం

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** మైనారిటీస్ యువతకు జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగం కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని అర్హులైన నిరుద్యోగ మైనార్టీ యువత ఈ సువర్ణావకాశము వినియోగించుకోవాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ ఇదియతుల్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓఎంసిఏపి,ఐఈఎస్ ల సహకారంతో జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థులునుండి దరఖాస్తులు ఆహ్వానించుచున్నారు. ఆసక్తి గల మైనార్టీ అభ్యర్థులు లింక్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోనవలసినదిగా కోరుచున్నాము.విద్యా అర్హతలు:- ఐటిఐ (2 సంవత్సరాలు) లేదా డిప్లొమా (3 సంవత్సరాలు) ఎలక్ట్రిషియన్ ట్రేడ్ నందు పాస్, కనీసం 2 సంవత్సరాలు సంబంధింత అనుభవం ఉండాలి.గరిష్ట వయోపరిమితి 30 సంవత్సరాలు ఉద్యోగ వివరాలు: - ఎలక్ట్రిషియన్ ఉద్యోగం కొరకు.పని చేసే ప్రాంతం : జర్మనీ, జీతం : 2,600/- నుండి 2,700/-యురోలు (సుమారు రూ.2.6 లక్షల నుండి రూ.2.7 లక్షలు). ఒప్పంద కాలం: 2 సంవత్సరాలు. ఒప్పందం ప్రకారం ఓవర్ టైమ్, అలవెన్సులు, వసతి రాక సహాయం అందిస్తారు.గుర్తింపు, అనువాద ఖర్చులను యజమాని భరిస్తారు. 6 నెలలు ప్రొబేషన్ పూర్తియిన తర్వాత యురోస్ తిరిగి చెల్లించడం జరుగుతుంది.జర్మన్ భాషా శిక్షణ. ప్రారంభంలి : నవంబర్ 2025 నుండి, కాలవ్యవధి : 12-14 వారాలు శిక్షణ స్థలం : క్లాస్ రూమ్ శిక్షణ (రోజుకు 8 గంటలు) - తాత్కాలికంగా రాజ మండ్రి నందు ఆర్థిక వివరాలు / ఖర్చులు అభ్యర్ది భరించాలి, చెల్లింపులు : రూ.1,15,000/- (అప్లికేషను ఫీజు శిక్షణ ఫీజుతో సహా) దీనిని 3 వాయిదాలలో చెల్లించాలి. ఇతర ఖర్చులు ఆహారం, వసతి, విమాన, వీసా చార్జీలు అభ్యర్థి స్వయంగా భరించాలి. పాస్ పోర్టు, మునుపటి కంపెనీ రిలీవింగ్ లెటర్,సంబంధిత విద్యార్హత సర్టిఫికేట్లు కావాలి.దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేయుటకు చివరి తేది నవంబర్ 2.అర్హులైన మైనారిటీ అభ్యర్థులు వారి బయోడేటా వివరాలు పంపించాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ ఇదియతుల్లా ప్రకటనలో తెలిపారు. వివరాలకుజిఈ ఫోన్ క్రింది నంబర్లను 9988853335, 8712655686 లను సంప్రదించగలరు.

## మినుము, కేపీ ఉల్లి పంటలు ఇక మరిచిపోవలసిందే అంటున్నా రైతులు

### - మొదలైన మళ్లీ వానలు - దిగులు చెందుతున్న రైతన్న



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో వివిధ గ్రామాలలో మినుము, కేపీ ఉల్లి పంటలు సాగు చేశారు. ఖరీఫ్ సీజన్లో వేసిన పంటల్లో పెద్ద బళ్ళారి , మినుము, పసుపు, వరి వంటి పంటలు సాగు చేశారు. అయితే పసుపు వరి పంటలు ఒకరకంగా బాగా ఉన్న, పెద్ద బళ్ళారి ఉల్లి , మినుము పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అయితే రబి సీజన్ మొదలు కావడంతో చాలామంది మినుము , కేపీ ఉల్లి పంటలు సాగు చేశారు. ఇటీవల గత పది రోజుల నుంచి వరుసగా కురిసిన వర్షాలకు ఉల్లి మినుము పంటలు కొద్దిగా దెబ్బతిన్నాయి. అయితే గత రెండు రోజులు వర్షం రాకపోవడంతో రైతులు సంతోషంతో పంటలకు రసాయనిక ఎరువులు చాలామంది పొలానికి చల్లారు, అలాగే పురుగుల మందులు పిచికారి చేశారు. అయితే కొందరి మినుము పంట, ఉల్లి పంటలలో గత వర్షానికి నీరు నిలవడంతో దెబ్బతిన్నాయని , మరి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు నిలబడి మొత్తం పూర్తిగా పంటలు చనిపోతున్నాయని రైతన్నలు లోలోన కుమిలిపోతున్నారు. ప్రభుత్వం దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

## మృతి చెందిన ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం లోని బోడీశెట్టి పల్లె ఎస్సీ కాలనీకి చెందిన చిన్న పెంచలయ్య అలియాస్ ప్రభాకర్ 59సం.ఆదివారం చెరువులో జారిపడి మునిగిపోయాడని సమాచారం తెలియడంతో వెంటనే స్పందించిన వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, అట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డిలు పోలీ సులకు సమాచారం అందించి వారు వచ్చినప్పటినుండి దగ్గరుండి వారికి అన్ని ఏర్పాట్లను చేసి సహాయక చర్యలలో పొన్నవోలు బ్రహ్మ నంద రెడ్డి పాల్గొన్నారు సోమవారం చెరువులో మృతదేహం లభించడంతో పోస్టు మార్టం నిమిత్తం మృత దేహాన్ని బద్వేల్ ఆసుపత్రికి తీసుకెళ్లే వరకు అన్ని తానై దగ్గరుండి వ్యవహరించారు మృతునికి 5 మంది కుమార్తెలు ఉన్నారని కుటుంబ పెద్ద చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ప్రభుత్వం వెంటనే మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు ధైర్యంగా ఉండాలని మృతునికుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## ఎర్ర చెరువు అలుగు వంక ప్రక్షాళనకు చర్యలు

### మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణం బద్వేల్ రోడ్డు మార్కెట్ కూడలి ప్రాంతంలో సిండికేట్ రైతు సహకార బ్యాంక్ వద్ద ఎర్ర చెరువు అలుగు వంక నుంచి ప్రవహిస్తున్న వర్షపు నీరు ఇటీవల జాతీయ రహదారిపై ప్రవహించి పాదచారులు, వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తడంతో సమస్యను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి వెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆదేశాలతో ఎర్ర చెరువు అలుగు వంక ప్రక్షాళనకు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, కమిషనర్ రంగస్వామి, ఏఈ నిరంజన్ రెడ్డి లను వెంటబెట్టుకుని అలుగు వంకను పరిశీలించారు. ఎర్ర చెరువు అలుగు వంక నుండి విధులలోనికి రోడ్ల మీదికి ఎర్ర చెరువు అలుగు వంక నుండి నీరు ప్రవహించకుండా ఉండే విధముగా అధికారులకు మున్సిపల్ చైర్మన్ తగుసూచనలు ఇచ్చారు.

## తుఫాన్ ను సమర్ధవంతంగా ఎదుర్కొందాం- మండల ప్రత్యేక అధికారి మెప్మా పీడీ కిరణ్ కుమార్



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం ముంచుకొచ్చిన తుఫాన్ భారీ నుండి ప్రజలను రక్షించేందుకు అవసరమైన అన్ని సహాయక చర్యలను చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి మెప్మా పీడీ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శోభన్ బాబు అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తుఫాన్ కారణంగా ప్రజల ఆస్తులు, ప్రాణాలను రక్షించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈ ప్రాంతంలోనే పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శోభన్ బాబు, మున్సిపల్ కమిషనర్ శేష ఫణి, విశ్వనాథ్ రెడ్డి, ఉప మండల అధికారి రహంతులయ్య ఇతర ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంచనది హారతితో పుష్పగిరి ఘాట్లు భక్తి మయంగా

### బ్రాహ్మణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వాతావరణం



**వల్లూరు మేజర్‌న్యూస్ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన పుష్పగిరి పుణ్య క్షేత్రంలో కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా బ్రాహ్మణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పంచనది హారతి నిర్వహించారు. పుష్పగిరి చెన్నకేశవ స్వామి క్షేత్రంలోని పంచనదుల సమ్మేళన ప్రదేశంలో భక్తజనులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక వాతావరణంలో హారతిని వీక్షించారు, ఈ కార్యక్రమంలో బ్రాహ్మణి ఫౌండేషన్ చైర్మన్ జాకెట్ బాలకృష్ణ, సమరసత సేవ ఫౌండేషన్ అర్చకులు ఎం.వి. వెంకటసుబ్బయ్య, అర్చకులు పాండు, ఆవుల బసిరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు, బాలకృష్ణ మాట్లాడుతూ, కార్తీక మాసం మొత్తం ఐదు సోమవారాలు పుష్పగిరిలో నది హారతి నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే, కార్తీక పౌర్ణమి నాడు భక్తి స్ఫూర్తిదాయకంగా మహా పంచనది హారతి నిర్వహించనున్నట్లు వెల్లడించారు..

## గుంతల మయమైన రోడ్డుకు మట్టిని తోలించిన సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి

### సర్పంచుకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రంగసముద్రం పంచాయతీలోని బద్వేల్ రోడ్డు నందు గల బజాజ్ షోరూం పక్క వీధి వెంగమాంబ నగర్ , సుందరయ్య కాలనీ వాసులు నడిచే దారి మోకాలి లోతు గుంతలతో బురదమయంగా మారి కనీసం పాదచారులు నడిచి వెళ్ళుటకు కూడా వీలు లేని విధంగా మారింది.ఈ విషయాన్ని కాలనీవాసులు సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి ట్రాక్టర్లతో గులకరాళ్లు మరియు మట్టి తోలించి జెసిబి తో చదును చేయించి సమస్యను పరిష్కరించినందుకు ఈ ప్రాంత వాసులు సర్పంచుకు ధన్యవాదములు తెలియజేశారు. చిత్తడి చిత్తడిగా ఉన్నప్పటికీ ఈ వీధి రోడ్డును మాజీ సర్పంచ్ కొండయ్య ,చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆదే శానుసారం చేపించినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

## వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమం

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గంలోని చింత కొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లె గ్రామ పంచాయతీ హరిజనవాడలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల్లో అవగాహన పెంచుతూ, చైతన్యవంతులను చేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు రామచంద్ర యాదవ్ , నీలకంఠ రెడ్డి , మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి , ఎంసీటీసీ సభ్యుడు మునెయ్య, సర్పంచ్ నాగముని, నియోజకవర్గ వాలంటరీ విభాగం అధ్యక్షుడు గూడా సదానంద రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు , గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



పులివెందుల, మేజర్‌న్యూస్ : మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్. అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి ఆదేశానుసారం చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా 15 వార్డు ఎర్రగుడిపల్లిలో కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైసీపీ నాయకులు కృష్ణమూర్తి, సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటు పరం చేయడం వల్ల జరిగే అనర్థాలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది .తదనంతరం ప్రజలు అందరూ సంతకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమిత్ర, సుధాకర్, సురేష్, రాజా, కార్తీక్, వంశీ, వెంకటస్వామి, ప్రభావతి, సుధారాణి, సువర్తమ్మ, వసుధ, సులోచన, రాజి, గంగమ్మ, గ్రేసమ్మ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

# నిర్విఘ్నంగా కోటి సంతకాల సేకరణ

## మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జరుగుతున్న ప్రజా ఉద్యమానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని పులివెందుల పేర్కొన్న ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందుల పట్టణం లోని 21,22,24,26 వార్డుల యందు వైయస్ మనోహర్ రెడ్డి సమక్షంలో వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కొనసాగిన సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడం వలన జరగబోవు అనర్థాల గురించి వార్డు ప్రజలకు వివరిస్తూ, అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కూటమి ప్రభుత్వాన్ని తిప్పి కొడదామని, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ అడ్డుకుందామని ప్రజలకు అవగాహన కల్పిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ మార్కెట్ చైర్మెన్ చిన్నప్ప, కౌన్సిలర్ లు కోడి రమణ, లక్ష్మి భార్గవి, లక్ష్మి ప్రసన్న, కుళ్లాయప్ప, జిల్లా సోషియల్ మీడియా కన్వీనర్ వివేక్ రెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, సోషల్ మీడియా విభాగం విజయ్ కుమార్, కలందర్, జహీర్ అయ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యా 50వేల రూపాయలతో ఆవాసం ప్లస్ పక్కా గృహాలు మంజూరు



కాశినాయన, మేజర్‌న్యూస్: మండలంలో ఇల్లు లేని నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం 1,50,000 రూపాయలతో ఆవాస్ ప్లస్ పథకం కింద గృహాలు నిర్మించుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో ,డాక్టర్ .మైథిలి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం మెంతా తుఫాన్ హెవీ రైన్ కారణంగా గ్రామాలలో ప్రజలు మరియు ప్రభుత్వ సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఇన్చార్జిలు ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని అన్నారు.

# శాశ్వత స్వభావం కల్గిన పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి..!

## కూటమి ప్రభుత్వం 12వ పిఆర్సి ప్రకటించి వేతనాలు పెంచాలి




బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేలు పట్టణ 7వ మహాసభలు సందర్భంగా సోమవారం నాడు స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) బద్వేలు పట్టణ (సప్తమ) 7వ మహాసభలు పులి శ్యాం ప్రవీణ్,దియ్యాల హరి, దియ్యాల దేవమ్మ గార్ల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరుశ్రీనివాసులరెడ్డి, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బిర్రు విజయ్ కుమార్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ కార్మిక హక్కులను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చుతున్నదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నదని, రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులతో సహా ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న 12వ పి.ఆర్.సిని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటించి జీతాలు పెంచాలని, డిఏ, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన 13 గంటల పని దినాన్ని రద్దు చేయాలని, మహిళ కార్మికులతో రాత్రిపూట షిఫ్ట్‌లలో పని చేయించే విధానాన్ని స్వస్తి పలకాలని, రిటైర్మెంట్, అనారోగ్యం, చనిపోయిన వారి స్థానాలలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఎన్.ఎం.ఆర్, బదిలీ ,కోవిడ్, డైలీవేజ్ కార్మికులకు 21వేలు వేతనం చెల్లించాలని పట్టణాల విస్తరణ మేరకు సిబ్బంది సంఖ్యను పెంచడంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వెంటనే విడనాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాసులు, సిఐటియు పట్టణ కో -కన్వీనర్ పి.సి. కొండయ్య, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పఠాన్ చాంద్ బాషా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, యూనియన్ పట్టణ కార్యదర్శి డి.నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు జి. శ్రీనివాసులు, కార్యదర్శులు సత్యరాజు, ప్రవీణ్ కుమార్,పాలయ్య కమిటీ సభ్యులు టి.కిరణ్, పి. రామయ్య, ఐ.చంద్రశేఖర్,పి. పెంచల వరప్రసాద్ పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని డిఆర్వోకు వినతి



కడప టౌన్, మేజర్‌న్యూస్ : తన సోదరులు తనకు రావలసిన ఆస్తిని అక్రమంగా కాజేసి అన్యాయం చేస్తున్నారని కడప నగరం నకాష్ కు చెందిన నూర్ మహమ్మద్ ఖురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడును కుటుంబ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను జీవనోపాధి నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నాను. తనకు తెలియకుండా, తన ప్రమేయం లేకుండా వంశపారం పర్యంగా వస్తున్న భూమిని నా అన్నదమ్ములు వారి పేరుమీద తప్పుడు రిజిష్టర్ చేయించుకొని ఆన్లైన్లో మార్చుకోవడం జరిగినది. నేను ప్రశ్నించగా నాపై దాడి చేయుచున్నారు. వీరిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు రావలసిన వాటాను నాకు లభించునట్లు చేయాలని కోరారు. వీరి తప్పుడు రిజిస్ట్రేషన్ను, ఆన్లైన్ నుండి తొలగించాలని విన్నవించారు. తమ తండ్రి షేక్ మహమ్మద్ గౌస్ కు 4 కుమారులు, 4 కుమార్తెలు కలరు. నేను 3వ కుమారున్ని, మా వంశపారంపర్యంగా సంక్రమించిన ఆస్తిని అనగా చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం రెవిన్యూ పొలం సర్వే నెం. 132/1ఎ విస్తీర్ణము 2.65 సెంట్లు, ఖాతా నెం.413, గల భూమిని, సర్వే నెం. 132/1ఎ1 విస్తీర్ణము 2.65 ఖాతా నెం.363 గల భూమిని మా అన్నదమ్ములు తాను ఊరిలో లేని సమయంలో నాకు తెలియకుండా తప్పుడు పత్రాలతో అక్రమంగా ఆక్రమించుకున్నారు. మా తాతల నుండి వచ్చిన ఈ భూమి మా తండ్రి నుంచి వచ్చినది. నా సోదరులు మా నాన్న బ్రతికి ఉండగానే బహుమతిగా దాన విక్రయం చేసినట్లు తెలిపారు. ఆ భూమిలో నాకు రావలసిన వాటా నాకు ఉన్నది. నేను నా అన్నదమ్ములను అడిగితే నామీద దాడిచేసారు. తాను జిల్లా ఎస్.పి. కి రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసి సంబంధింత స్టేషను కంప్లైంట్ పంపించడం జరిగినది. వారి వలన నాకు ప్రాణహాని ఉన్నదని తెలిపారు. కావున జిల్లా ఉన్నతాధికారులైన తమరు పరిశీలన జరిపి నాకు రావలసిన వాటాను వచ్చునట్లు సహాయపడమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారిచేయమని కోరారు

# నాకు న్యాయం చేయాలి : మూడే జగదిష్ నాయక్




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఏపీడిఎస్సీ 2025లో పరీక్ష రాయడం అర్హత పొంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ కాల్ లెటర్ కూడా వచ్చిందని పోస్ట్ ఇచ్చి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ డిఎస్సి గ్రినియన్స్ ఏర్పాటు చేశారు. మేము కడప ఆర్జెడి ఆఫీస్ లో హార్డ్ కాపీ ఈ -మెయిల్ ధ్వారా అందచేసాము. కానీ గ్రీవెన్స్ ధ్వారా ఎటువంటి న్యాయం జరగలేదని మూడే జగదీష్ నాయక్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీవెన్స్ లో మాకు ఎటువంటి స్పందన ఇవ్వలేదు మా సమస్యకు త్వరగా స్పందించాలని కోరారు.ఏ.పి డీఎస్సీ-2025 కడప ఎస్జిటి -ఉర్దు మీడియంలో బ్యాక్లాగ్ పోస్టులు ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ లోకల్ బాడీస్ లో ఎస్టి- బ్యాక్ లాగ్ ఉమెన్స్ 1 ఒకటి, ఎస్టి - జనరల్ 2 రెండున్నాయి. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ లో ఎస్టి- ఉమెన్1 కి ఒక పోస్ట్ ఉంది ఎస్టి- బ్యాక్ లాగ్ రోస్టర్ పాయింట్-58 ఎస్టి - బ్యాక్లాగ్ ఉమెన్స్ మళ్ళీ క్యారీ ఫార్వర్డ్ చేశారు.కానీ ఉమెన్ అభ్యర్థి ఉన్న ఎస్టీ జనరల్ బ్యాక్ లాగ్ లో ఉమెన్ అభ్యర్థిని నింపారు. డి ఎస్సి ఎస్టీ జనరల్ బ్యాక్ లాక్ లో నేను రెండో 2 వ్యక్తిని ఎస్టీ బ్యాక్లాగ్ ఉమెన్ పోస్ట్ ఉన్నప్పటికీ డిఎస్సి రోస్టర్ పాయింట్ నెం- 75 ప్రకారం ఎస్టీ బ్యాక్లాగ్ జనరల్‌లో నింపారు. జీ.వో.నెంబర్ 77 ప్రకారం ప్రకారం బ్యాక్ లాగ్ క్యారీ ఫార్వర్డ్ పోస్టులను నింపే విధానం ఎక్కడ ప్రస్తావించలేదు. అలానే క్యారీ ఫార్వర్డ్ పోస్టులలో ఎస్టీ జనరల్ బ్యాక్లాగ్ విధానం అనుసరించడం వలన నాకు నష్టం జరిగింది. కానీ బ్యాక్ లాగ్ పోస్టులను అనుసరించి నింపమని ఎక్కడ ప్రస్తావించలేదు. దయచేసి మహిళా అభ్యర్థిని రోస్టర్- 58లో బ్యాక్లాగ్ క్యారీ ఫార్వర్డ్ పోస్టో నింపి ఎస్టి జనరల్ బ్యాక్లాగ్ లో రెండో (2) వ్యక్తిగా నాకు న్యాయం చేయాలని ప్రార్థిస్తున్నాను. ఆలా లేని యెడల మీవల్ల నాకు చావే శరణం అన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: 'మొంథా' తుపాన్ ప్రభావంతో కమలాపురం నియోజకవర్గం పరిది .లోని చింతకొమ్మదిన్నె మండలంతో పాటు అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలు భయపడకుండా, ప్రభుత్వ యంత్రాం గం అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. తుఫాను ప్రభావంతో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. వాస్తవ సమాచారం లేదా ప్రభుత్వ సాయం అవసరమైన సందర్భాల్లో క్రింది నంబరుకు ఫోన్ చేయవచ్చని తెలిపారు: 08562 - 295990,అలాగే స్టేట్ కంట్రోల్ రూమ్ : 112, 1070,టోల్ ఫ్రీ: 18004250101 నంబర్లకు ఫోన్ చేస్తే అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు సహాయం అందిస్తారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మండలంలోని ప్రతి గ్రామంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని గ్రామాల ప్రజలు తుఫాను కాలంలో ఇంటి బయట అవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే ప్రతి గ్రామంలో ఉన్నటువంటి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు.

# తప్పుడు ప్రచారానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### రితేష్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేయడం తగదు
### పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపిటిసి కల్వకురి రమణ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, పారదర్శకతకు నిదర్శనమైన వ్యక్తి అని,ఆయన ఎప్పుడూ ప్రజలతో మమేకమై, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయనపై ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం అన్నది ప్రజా నాయకుడి గౌరవాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశంతో జరుగుతుందని పోరుమామిళ్ల మండలం రంగసముద్రం 1 ఎంపీటీసీ కల్వకూరి రమణ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను రాజకీయాల్లోకి వచ్చింది ప్రజాసేవ కోసం అని, కానీ కొందరు దుర్మార్గులు నా మీద, మా నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రెండు గ్రూపుల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలు చేస్తున్నారు.ఇలాంటి తప్పుడు ప్రచారం, నైతికతలేని దుష్టకర్మలకు పాల్పడిన వారిని,చట్టపరంగా శిక్షించక తప్పదు అన్నారు.నేను సోమవారం పోరుమామిళ్ళ పోలీస్ స్టేషన్లో అధికారికంగా ఫిర్యాదు చేశానన్నారు.ఈ తప్పుడు ప్రచారానికి బాధ్యులైన వారిని గుర్తించి,వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశానన్నారు.నేను యువకుణ్ణి,ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాను కానీ నా పార్టీ, మా నాయకుడు, నా ప్రతిష్ట మీద తప్పుడు ప్రచారం చేస్తే న్యాయపరంగా పోరాడుతానని తెలిపారు.

## డా.ఎస్ఎఫ్ బాషా దంపతులకు సన్మానం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రముఖ వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషా దంపతులను, మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి సన్మానించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన మక్కా దర్శనంతరం శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయన పల్లె ఎస్సీ కాలనీలో, వీధిలైట్లు ఏర్పాటు చేయండి



**కాశినాయన, మేజర్‌న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలలో పారిశుధ్యం, వీధి దీపాలు, ఏర్పాటలో పంచాయతీ సెక్రెటరీలు ఆలసత్వం చేస్తున్నారని , తక్షణమే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, నాయన పల్లె ,వరి కుంట్ల ఎగువ, దిగువ ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు గ్రామాలలోకి వెళ్లి ప్రజలు ఎలా ఉన్నారు అని చూసేవారు కూడా కరువయ్యారని , ప్రజలు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వస్తే అన్ని మేమే చేస్తామంటారు. ఆ ఎన్నికలు అయిపోతే ఎవరికి ,ఎవరు?. అనే కింద రాజకీయ నాయకులు కూడా ఉన్నారని మండల ప్రజలు అనుకుంటున్నారు. కనుక ఆయా గ్రామాలలో ఉన్న సర్పంచులు ,పంచాయతీ సెక్రెటరీలు, ప్రజా ప్రతినిధులు , ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించినట్లయితే ఆయా గ్రామాలు బాగుపడతాయని, కొంతమంది యువ నేతలు తెలియజేశారు. కనీసం వర్షాకాలంలో బురదగా ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లలేని పరిస్థితులలో ప్రభుత్వం ఉందంటే ఏం చేయాలో అర్థం కావడం లేదు అంటున్నారు ఆయా గ్రామాల ప్రజలు. ముంతా తుఫాన్ అయిపోయిన తర్వాత ఏం చేస్తారో వేచి చూడాలి.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచన వెనక్కు తీసుకోవాలి



**వేముల, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటికరణం చేసి పేద విద్యార్థుల కలలకు గండి కొట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,వేముల మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి పేర్కొన్నారు.వేముల మండలం లోని గొల్లల గూడూరు గ్రామ పంచాయతీ, దుగ్గన్నగారి పల్లి పంచాయతీ మరియు గుండ్లపల్లి గ్రామాలలో సోమవారం సాయంకాలం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,వేముల మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డిలు ప్రారంభించారు.ఆయా గ్రామాలలో గ్రామ రచ్చబండపై వైకాపా నాయకులు స్థానిక ప్రజలతో కలిసి ప్రభుత్వ మెడికల్ కళాశాలల వల్ల యువతకు లభించే అవకాశాలు,వైద్య సదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాష్ట్రంలోని వైద్య,విద్య రంగం ప్రైవేట్ పరం చేయాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం పీ4 విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలో 5 మెడికల్ కళాశాలలను ప్రారంభించి వైద్య విద్య,వైద్యం సామాన్యులకు చేరేలా చేస్తే,కూటమి ప్రభుత్వం పేదప్రజలకు వాటిని అందకుండా ప్రైవేట్ వ్యవస్థలకు చెంత చేర్చేందుకు చూస్తుందని తెలిపారు.అయితే ఈ దారుణాన్ని అరికట్టేందుకు వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పోరాటానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మద్దతు తెలపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్ రెడ్డి, సర్పంచ్‌లు చెన్నారెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి, అర్జున్,చంద్ర,దుంపల రమణ రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి, వర్ర రవీంద్ర రెడ్డి,అమర్ నాథ రెడ్డి, ఈ సి మహేశ్వర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,వేమ నారాయణరెడ్డి, రెడ్డయ్య,విద్యాసాగర్ రెడ్డి,లక్ష్మిరెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,వెంకటస్వామి,మధు,బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్,యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్ కుమార్, పల్లె రామాంజనేయ రెడ్డి,రమణ రెడ్డి,బయన్న, వైకాపా నాయకులు కార్యకర్తలు మరియు రెండు గ్రామాల ప్రజలు,యువత పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయక స్వామి పంచమ వార్షికోత్సవం



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని వినాయక నగర్‌లో సోమవారం వరసిద్ధి వినాయక స్వామి పంచమ వార్షికోత్సవం అత్యంత ఘనంగా కాలనీవాసులు నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వచ్చినటువంటి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం గోపవరం తిరుపతిరెడ్డి వచ్చినటువంటి వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా బండలాగుడు పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు ఎటువంటి సంఘటనలు జరగకుండా కలసపాడు ఎస్ఐ తిమోతి ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## తుఫానుకు రైతులు అప్రమత్తంగా ఉండండి: రితీష్ రెడ్డి యువసేన



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** రాబోవు ఈ మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నా నేపథ్యంలో కలసపాడు మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని కలసపాడు మండల లింగారెడ్డి పల్లె రితీష్ రెడ్డి యువసేన నాయకులు గోడి వినోద్ కుమార్ రెడ్డి ఆదిబో యిన మనోజ్ కుమార్ యాదవ్ పోకల వెంగళ రాయుడు పేర్కొన్నారు. భారీ ఈదుర గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది . కావున పొలాల్లో రైతులు విద్యుత్ తీగలను,తడి చేతులతో లేక తడి బట్టలతో ముట్టుకోరాదని ఆయన సూచించారు. పాతబడిన భవనాల్లో నివాసం ఉండేవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆయన అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే డివిజన్ మరియు మండల తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నంబర్ ఏర్పాటు చేశారని వారు అన్నారు. రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని. వారు అన్నారు.

## అవినీతి నిర్మూలనపై అవగాహన పోస్టర్ విడుదల




**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** అవినీతి నిర్మూలనకు సంబంధించి ఏ సీ బీ రూపొందించిన గోడపోస్టర్లను జిల్లా రెవిన్యూ అధికారి యం. విశ్వేశ్వర నాయుడు ఆవిష్కరించారు. ఆ పోస్టర్లను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ శాఖాధిపతులకు పంపించి, వారి వారి కార్యాలయాలలో విరివిగా అతికించవలసిందిగా, ప్రజలకు అవగాహన కల్పించి అవినీతి నిర్మూలనకు సహకరించవలసిందిగా ఆయన కోరారు. దీని పై వై.యస్.ఆర్ కడప జిల్లా లోని అన్ని ప్రభుత్వ శాఖధిపతులకు తగు సూచనలు జరిచేయడమైంది.

## నవంబర్ 3నుంచి టెట్ - డిఎస్సీ ఫ్రీ కోచింగ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టెట్, డిఎస్సీ ఫ్రీ కోచింగ్ ను నవంబర్ 3వ తేదీ సోమవారం నుంచి ఎస్జీటీ, ఎస్ఏ ఇంగ్లీషు, సైకాలజీ సబ్జెక్టులను జనవిజ్ఞాన వేదిక కార్యాలయం ఎస్-30,31 నందు అందిస్తున్నామని జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి నంగా రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పోస్టర్స్‌ని ఆవిష్కరించారు. కోచింగ్‌ని అనుభవం కలిగిన ఫ్యాకల్టీలతో ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. కోచింగ్ కి హాజరు కావలనే వారు 9705333305 నెంబర్ కి కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరు. కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ సునీత, జిల్లా గౌరవ సలహాదారులు వై. గోపినాథ్ రెడ్డి, పట్టణ సభ్యులు రాకేష్, చెకుముకి కన్వీనర్ రవిబాబు, బాల నరసింహులు, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.ం

# కార్తీక తొలి సోమవారం సందర్భంగా విశేష పూజలు

### భక్తులతో కిక్కిరిసిన శైవాలయాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని శైవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పట్టణంలోని అగస్త్యేశ్వరాలయం, రామేశ్వరం లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, పెన్నానది తీరాన వున్న అమృతేశ్వరాలయం, తదితర శివాలయాలలో స్వామి, అమ్మవార్ల మూలవిరాట్టులకు విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు కార్తీక దీపాలు వెలిగించి తమను తమ కుటుంబాలను కాపాడాలని వేడుకున్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెన్నా నది తీర ప్రాంత ప్రజలకు హెచ్చరిక

కడప - మేజర్‌న్యూస్ : మైలవరం రిజర్వాయర్ నందు ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 6.076 టీఎంసీలు ఉన్నది. గండికోట రిజర్వాయర్ నుండి 5000 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతున్నది కావున మైలవరం రిజర్వాయర్ కెపాసిటీ 6.3 టీఎంసీలకు చేరువలో ఉన్నది. ఇందుమూలంగా యావత్ ప్రజానీకానికి పెన్నా నది తీరం వెంబడి ఉన్న రైతుల కు అధికారుల కు విద్యార్థుల కు మత్స్యకారుల కు రజకులకు తెలియజేయడమేమనగా మంథ తుఫాను తీవ్రత ను పరిగణనలోకి తీసుకొని మైలవరం స్పిల్ వే నుండి నీటిని 4300 క్యూసెక్కుల చొప్పున ప్రస్తుతం ఏడు గంటలకి పెన్నా నదికి విడుదల చేస్తున్నారు. కాబట్టి ఈ విషయాన్ని అధికారులు ప్రజలు అందరూ గమనించి అప్రమత్తతో వ్యవహరించి మంతా తుఫాను ప్రభావాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని తెలియజేయడమైనది.

## వరి పంటల పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరులో ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటలను సహాయ వ్యవసాయ సంచాలకులు జి.లక్ష్మిమాధవి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. 28వ తేదీ తుఫాన్ ప్రభావంతో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రధాన పొలాల్లో మురుగు నీరు సులభంగా బయటకు పోవడానికి ముందుగానే దారులు ఏర్పాటు చేసి పక్కనే ఉన్న కాలువలతో కలిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రాబోయే నాలుగు నుండి ఐదు రోజులపాటు ఎరువులు లేదా పురుగుమందులు వేయకుండా వాయిదా వేసుకోవడం మంచిదని ఆమె రైతులకు సూచించారు. అనంతరం చెన్నూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న యూరియా పంపిణీ విధానాన్ని కూడా ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీ,రెడ్డి నాగేశ్వరి పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రం ఏర్పాటు

### ప్రజలు అప్రమత్తంగా ఉండండి
### స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్ హెచ్చరిక



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉందని వృద్ధులు, పిల్లలు ఎవ్వరూ బయట తిరగ వద్దని మండల స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్ పెండ్లిమర్రి తహసిల్దార్ అనురాధ ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డి హెచ్చరించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేకుల షెడ్లు, పూరి గుడిసెల్లో ప్రజలు నివాసం ఉండకూడదని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. మొంథా తుఫాన్ ప్రభావం వల్ల 28, 29 తేదిలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రంలో భోజన వసతి, నీటి సౌకర్యం, సదుపాయం, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నీటిని కాచి, వడపోసి, చల్లార్చి తాగాలన్నారు. వర్షాల వల్ల చెరువులు, నదులు, కుంట లలో నీరు పుష్కలంగా ఉన్నాయని పిల్లలు వెళ్లకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హుదూద్ తుఫాన్ కంటే మొంథా తుఫాన్ ఎంతో ప్రమాదకరమని వర్షంతో పాటుగా వేగంగా ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని చర్యలు చేపడుతున్నామని పాడుబడిన ఇండ్లలో ఎవరు ఉండకూడదని తెలియజేశారు...

## మొంథా తుఫాను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

### మండల ప్రత్యేక అధికారి రఘురాం



ముద్దనూరు మేజర్‌న్యూస్: మొంథా తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తగు చర్యలు తీసుకోవాలని ముద్దనూరు మండల ప్రత్యేక అధికారి రఘురాం తెలిపారు. ముద్దనూరు తహసిల్దార్ కార్యాలయంలో మెంత తుఫాన్ పై మండల స్థాయి అధికారుల సమావేశం జరిగింది. ముద్దనూరు తాసిల్దార్ అలీ ఖాన్, సిఐ దస్తగిరి, ముద్దనూరు మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ వేణి తదితర మండల స్థాయి అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భం గా మండల ప్రత్యేక అధికారి రఘురాం మాట్లాడుతూ మొంథా తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు తగు చర్యలను చేపట్టాలన్నారు. ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. అనంతరం ముద్దనూరు మండలంలోని గ్రామాలకు వెళ్లి ప్రజలను అప్రమత్తం చేశారు. గ్రామాల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై సలహాలు సూచనలను అందించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ,తదితరులు పాల్గొన్నారు

## కిచక ఉపాధ్యాయుని సస్పెండ్ చెయ్యాలి

### జిల్లా విద్యాశాఖ అధికారికి పిర్యాదు చేసిన ఏఐఎస్బి, పిఎస్‌యు నాయకులు




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు మానవ మృగంలా మారి విద్యార్థినిలపట్ల లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రహ్మంగారిమఠం మండలం కందిమల్లాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణమూర్తిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్ లు డిమాండ్ చేశారు. కిచక ఉపాధ్యాయిని సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం కడప జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలోని కందిమల్లాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రాధాకృష్ణమూర్తి అదే పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు విద్యార్థినిలు తమ దృష్టికి తీసుకొచ్చారని వారు తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు అభం శుభం తెలియని చిన్నారులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తుండటం దారుణమన్నారు. 62 సంవత్సరాల వయస్సులో చిన్నారులతో అసభ్యకరంగా ప్రవర్తించి సభ్యసమాజం తలదించుకొనేలా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిపై వెంటనే ఫోక్సో కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి ఉద్యోగం నుండి తొలగించారని వారు డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించించటమే కాక స్థానిక రాజకీయ నాయకులతో రాజీ ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పి ఎస్ యు జిల్లా కార్యదర్శి గోపి పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ పై అప్రమత్తత

### మండల స్థాయి సమీక్ష సమావేశం
### గ్రామాల్లో పర్యటించిన స్పెషల్ అధికారి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావం వల్ల అధిక వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో సోమవారం గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు తహశీల్దార్ మనోహర్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ ఎస్ఐ వెంకటరమణ పర్యటించారు తుఫాన్ ప్రభావం ఎక్కువై వర్షాలు అధికమైతేఅందుకు అనుగుణంగా ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలించేందుకు ముందస్తుగా పునరావాస కేంద్రాలపై దృష్టి సారించారు మండలంలోని అర్కటవేముల పర్లపాడు కూలూరు టంగుటూరు వెలవలి వాసుదేవపురం తదితర గ్రామాల్లో మండల స్థాయి అధికారులు పర్యటించారు వర్షాల వల్ల అనుకొని ఇబ్బందులు ఎదురైతే ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే భాగంగా జడ్పీ ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలభవనాలనుపరిశీలించారు గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతి కార్యదర్శులు తుఫాన్ ప్రభావంతో ప్రజలు ఇబ్బంది పడకుండా అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు ఎప్పటికప్పుడు సమాచారాన్ని మండల కంట్రోల్ రూమ్ కు తెలపాలన్నారు ముందుగా మండల కేంద్రమైన రాజుపాళెం మండల పరిషత్ సభా భవనంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు అందులో అయా శాఖల అధికారులు నిర్వహించాల్సిన విధులను తెలిపారు అధిక వర్షాలు కురిస్తే కుందూ నదివంకల ఉధృతి ఎక్కువై ఆ వరద నీరు గ్రామాలకు వస్తే అందుకు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు అంతేకాకుండా వైద్యం తాగునీరు పారిశుద్ధ్యం తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు ఈ సమావేశంలో మండల వైద్యాధికారి మంజుల మండల ఏవో శివరామకృష్ణారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గౌతమి తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## చెరువులో గల్లంతయిన వ్యక్తి మృతదేహం లభ్యం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం లోని బోడిశెట్టిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన చిన్న పెంచలయ్య అలియాస్ ప్రభాకర్ 59సం. ఆదివారం చెరువులో జారిపడి మునిగిపోయాడు అతని ఆచూకీ కోసం ఆదివారం స్థానిక ఎస్సై రామకృష్ణ పోలీసులు, ఫైర్ సిబ్బంది, గజఈతగాళ్ళతో కలిసి చెరువు మొత్తం వెతికినా ఫలితం లేకపోవడంతో వెనుతిరిగి సోమవారం ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టగా సాయంత్రం ప్రభాకర్ మృతదేహం చెరువులో లభ్యమయింది పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బద్వేల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని స్థానిక ఎస్సై రామకృష్ణ తెలిపారు మృతునికి భార్య, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు మృతుడు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి కుటుంబ పెద్ద చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం రోధిస్తూ కన్నీటి పర్యంతమవుతున్నారు ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు, గ్రామస్తులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో డిఎస్పీ, బద్వేల్ సిఐ కృష్ణయ్య, అట్లూరు తాహసిల్దార్ సుబ్బ లక్షుమ్మ, వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, మాజి సర్పంచ్ కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు